www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

బుధవారం 26- 3 - 2025 | సంపుటి : 21 | సంచిక : 189

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-

# ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ

## మేలో తల్లికి వందనం అమలు

### కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి



- 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి
- ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి
- విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఇర్దేశం



ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

- అమరావతి, (నినాదం)



సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ..కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొ చ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃని ర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తేస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక

2వ పేజీలో..

## విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

### కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ





**హైదరాబాద్, (నినాదం):** బెట్టింగ్ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది. ఈక్రమంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

ఆస్తిపన్ను బకాయిదారులకు

## 02 గుడ్ న్యూస్

నెలాఖరులోగా 50 శాతం రాయితీ



# సీస్కోతో ఒప్పందం

## మంత్రి లోకేశ్

ఈ ఒప్పందం ద్వారా 50 వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ

ఇరుపక్షాల ప్రతినిధులు ఎంవోయుపై సంతకాలు

శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీ

Digital IT



2వ పేజీలో..

## వల్లభనేని రిమాండ్ పొడిగింపు

### 8 వరకు రిమాండ్‌ను



**హైదరాబాద్, (నినాదం):** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది.

పేదలకు న్యాయం చేయాలన్నదే

# సీఎం తపన

- 22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్
- జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు
- భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి
- మంత్రి అనగాని సత్యప్రసాద్





**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

02

## చత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్...

- కొనసాగుతున్న ఎదురుకాల్పులు
- ఐదుగురు మావోయిస్టుల మృతి
- మృతుల్లో వరంగల్ వాసి



**రాయపూర్, (నినాదం):** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు- తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు.కాగా, ఈ నెల 20వ తేదీన బీజాపూర్, కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

గన్నవరం తెదేపా కార్యాలయంపై

## దాడి కేసు

### కీలక నిందితుడు అరెస్ట్





**విజయవాడ, (నినాదం):** గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో కీలక నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. దాడి కేసులో ఏ-1గా ఉన్న ఓలుపల్లి రంగారావు(రంగా)ను మంగళవారం సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత వల్లభనేని వంశీ అరెస్టు తర్వాత రంగారావు అజ్ఞాతంలోకి వెళ్లారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనూ ఆయన నిందితుడిగా ఉన్నారు. రంగారావును బుధవారం విజయవాడ కోర్టులో హాజరు పరిచే అవకాశముంది.

కొత్త ఐటీ బిల్లుపై

## చర్చ

### నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, (నినాదం):** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో నూతన ఆదాయపు పన్ను బిల్లు చర్చకు తీసుకొ స్తామని కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలకు సమాధా నమిస్తూ.. ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని అన్నారు.

5వ పేజీలో..

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

## రాజధాని ఆలస్యం

ఇంతవరకు రాజధానిలేని రాష్ట్రంగా ఏపీ

అమరావతిలో మంత్రి నారాయణ పర్యటన

2వ పేజీలో..



**అమరావతి, (నినాదం):** రాష్ట్ర విభజన జరిగి సుమారు తొమ్మిదేళ్లు అవుతున్నా ఇంకా ఏపీకి రాజధాని లేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాజధాని నిర్మాణం మరింత ఆలస్యమైందని మంత్రి నారాయణ అన్నారు. ఏపీ రాజధాని అమరావతిలో నారాయణ మంగళవారం పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు.


## జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం

### మిర్చికోల్డ్‌స్టోరేజీలో చేలరేగిన మంటలు


రూ.12 కోట్ల విలువైన మిర్చి నిల్వలు ఉన్నట్లు సమాచారం

ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జగయ్యపేట మండలం తొర్రగుంటపాలెంలోని మిర్చి కోల్డ్ స్టోరేజీ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి గిడ్డంగి మొత్తానికి వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. దీంతో మిర్చి నిల్వలు దగ్ధమవుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గోడౌన్‌లో సుమారు రూ.12 కోట్ల విలువైన మిర్చి నిల్వలు ఉన్నట్లు సమాచారం. కాగా, గోదామ్‌లో మొత్తం 40 వేల మిర్చి బస్తాలు ఉన్నాయని సమాచారం. అన్నీ కాలిబూడిదయ్యాయి. పొగ, మిర్చి ఘాటుతో పరిసర గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తుమ్ములు, దగ్గుతో గ్రామస్తులు అవస్తలు పడుతున్నారు.

- అమరావతి, (నినాదం)



# సిస్కోతో ఒప్పందం : మంత్రి లోకేశ్



**అమరావతి, (నినాదం):** ఐటీ, అడ్వాన్స్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం సిస్కోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కో- ఏపీఎస్ఎస్ డీసీ ఎంఓయూ జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 50 వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారు. విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వ ఐటీ సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరువర్గాల ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తారు. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు సంస్థ డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ముందస్తు అవసరాలను గుర్తించి సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ప్రాక్టికల్ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో అవసరమైన శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్దతునిచ్చే ఫ్రెండ్ యువర్ సెల్ఫ్ ఇన్ ద ఫ్యూచర్ (ఎఫ్ఎవైఎఫ్) వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తారు.

## పథకాల సమర్థ అమలుకు చర్యలు
## రెండు రోజుల సదస్సులో దిశా నిర్దేశం
## కలెక్టర్ సదస్సులో సిఎస్ వెల్లడి




**అమరావతి, (నినాదం):** సంక్షేమ అభివృద్ధి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల సాధనకు కలెక్టర్లకు తగిన దిశానిర్దేశం చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. అదే విధంగా ఆయా పథకాలు, కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఈరెండు రోజుల సమావేశంలో కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు- జరిగే కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి స్థాయి అధికారిని జిల్లా ఇన్చార్జి గా నియమించడం జరిగిందని చెప్పారు. ఈసమావేశంలో జిల్లాల వారీగా జిల్లా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన గురించి కలెక్టర్లు ప్రెజెంటేషన్ ఇస్తారని సిఎస్ చెప్పారు. అదే విధంగా వాట్సాప్ గవర్నెన్స్, రియల్ టైమ్ విధానం, భూ సంబంధిత అంశాలు, స్వర్ణాంధ్ర కార్యాచరణ ప్రణాళికలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆలక్ష్య సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు- జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభమైంది. ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్తా,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌పై బహిరంగ
# వ్యాఖ్యలు సరికాదు

**చంద్రబాబు,పవన్ కేంద్రంతో టచ్‌లోనే ఉన్నారు**
**ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్య**



**రాజమండ్రి, (నినాదం):** నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేంద్రంతో అంతర్గతంగామాట్లాడుతున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉన్నాం కాబట్టి ఈ వ్యవహారంపై బహిరంగంగా మాటా.డకూడదని పేర్కొన్నారు.. జనాభా విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ముందు నుంచి చాలా క్రమశిక్షణ పాటించాయి.. ఇప్పుడు జనాభా పేరుతో సీట్లు- తగ్గించడం సరికాదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడారు.. మరో మాజీ తరహా అధికారంలోకి వస్తానని జగన్ అంటున్నారు.. జగన్ వచ్చిన రాజమండ్రి సెంట్రల్ జైలుకే అంటూ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయి.. జగన్ హయాంలో పంటలకు ఇన్సూరెన్స్ కూడా చెల్లించక రైతులు వేల కోట్ల నష్టపోయారు. జగన్ హయాంలో గ్రామాల్లో ఒక రోడ్డు కూడా వేయలేదని విమర్శించిన ఆయన.. జగన్ మళ్లీ ఇటు లెక్కించాల్సిందే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం సహాయ నిధి నుంచి ప్రజలను ఆదుకుంటున్నాం.. మేలో తల్లికి వందనం, జూన్ లో అన్నదాత సుఖీభవ అమలు చేయబోతున్నాం.. రాజమండ్రి పుష్కరాలకు రాజమండ్రి చుట్టు-పక్కల ప్రాంతాల అభివృద్ధి చెందేల ప్రణాళికలు వేస్తున్నామని వెల్లడించారు. రాజమండ్రిలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరుగుతోంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో ఇప్పటికే మాట్లాడానని తెలిపారు. వైసీపీ కార్యాలయానికి రాజమండ్రిలో అధికారులు తక్షణమే స్థలం ఇచ్చారు.. కానీ, టీడీపీ కార్యాలయం కోసం స్థలం అడుగుతుంటే అధికారులు ఇవ్వడం లేదని గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు.

## పోలీసు విచారణకు
# రీతుచౌదరి గైర్హాజరు

**కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ**




అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్ వేశారు. తనపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్ చేయాలంటూ హైకోర్టులో యాంకర్ పిటిషన్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే యూట్యూబర్ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతా చౌదరి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమెకు మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ






దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారు

మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు- తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు, సిఎస్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు



**హైదరాబాద్, (నినాదం):** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ-1 వల్లభనేని వంశీ మోహన్, ఏ-4 గంటా వీర్రాజు, ఏ-7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ-8 నిమ్మల లక్ష్మీపతి, ఏ-10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా సింగిల్ బ్యారెక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారెక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గతంలోనే పిటిషన్ వేసిన పరిస్థితులు, అప్పటి విచారణపై న్యాయాధికారి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతగా ఉన్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా వేరే వారిని వంశీతో కలిపి ఉంచలేమని జైలు అధికారులు, పోలీసులు గతంలోనే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

# వర్షాకాల సమావేశాల్లో కొత్త ఐటీ బిల్లుపై చర్చ

## నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, (నినాదం):** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో నూతన ఆదాయపు పన్ను బిల్లు చర్చకు తీసుకొస్తామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలకు సమాధానమిస్తూ.. ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని అన్నారు. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ అని వెల్లడించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు నాటికి సెలెక్ట్ కమిటీ తన నివేదికను సమర్పించనున్నట్లు తెలిపారు.

ఇకపోతే, ఆదాయపు పన్ను చట్టం- 1961 సవరించనున్నారు. అయితే, కొత్త బిల్లులో ఎలాంటి కొత్త పన్నులుప్రవేశపెట్టలేదని.. పన్ను చట్టాలను సరళీకృతం చేయడం,, అస్పష్టతలను తొలగించడం,పన్ను చెల్లింపుదారుల సమ్మతిని సులభతరం చేయడంపైనే దృష్టి సారిస్తుందని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 'ఆదాయపు పన్ను చట్టం-1961'లోని అంశాలనే స్పష్టంగా, సంక్షిప్తంగా, సరళమైన భాషలో, పునరావృతాలు లేకుండా రాయించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా సరళీకరించిన ఈ అంశాలే 'నూతన ఆదాయపు పన్ను బిల్లు'లో ఉంటాయి. మరోవైపు, కొత్త బిల్లులోని పదాల సంఖ్య 2.6 లక్షలు కాగా.. ఇది పాత చట్టంలోని 5.12 లక్షల కంటే తక్కువ. ప్రస్తుత చట్టంలో 819 సెక్షన్లు ఉండగా.. కొత్త బిల్లులో 536 ఉన్నాయి. చాప్టర్స్ సంఖ్యను కూడా 47 నుంచి 23కి తగ్గించారు. కొత్త బిల్లులో 1200 నిబంధనలు, 900 వివరణలను తొలగించారు. ఇకపోతే, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో ప్రారంభమై ఆగస్టు వరకు జరుగుతాయి.


# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాజధాని ఆలస్యం

## ఇంతవరకు రాజధానిలేని రాష్ట్రంగా ఏపీ
## అమరావతిలో పర్యటించిన మంత్రి నారాయణ

**అమరావతి, (నినాదం):** రాష్ట్ర విభజన జరిగి సుమారు తొమ్మిదేళ్లు అవుతున్నా ఇంకా ఏపీకి రాజధాని లేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాజధాని నిర్మాణం మరింత ఆలస్యమైందని మంత్రి నారాయణ అన్నారు. ఏపీ రాజధాని అమరావతిలో నారాయణ మంగళవారం పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. గత టీడీపీ హయాంలో రూ. 43వేల కోట్లకు టెండర్లు పిలిచామని, అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. కానీ గత ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొదట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ.. ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించా మన్నారు. 186 బంగాళాలు మంత్రులు, జడ్జిలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శు లకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారు లకు 1440,ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హై కోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుందన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నారాయణ తెలిపారు. ప్రజలపై ఒక్క పైసా భారం కూడా లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, వరల్డ్ బాంక్.. ఎడిబి నుంచి రుణాలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత. అప్పు తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజల డబ్బు వృథా చేస్తున్నారని ప్రతిపక్షం చెబుతోందని.. ఇది సరికాదని మంత్రి అన్నారు. మరోవైపు విశాఖ జిల్లా, భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై నాలుగు రోజుల క్రితం విశాఖ స్థానిక నేతలతో చర్చించామన్నారు. వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామనీ తెలిపారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని.. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఒకవైపు ఎండలు..
# మరోవైపు వర్షాలు

## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం



**అమరావతి, (నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరో వైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు 3 రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురం మన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9°C, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7°C, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6°C, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

# పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎం తపన



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటు-వంటి నష్టం కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులుతలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ - టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు-, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీఆర్వోల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూయజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రైవేటు- భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు- దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్న డూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్ర మాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు-ందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది.రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం.వీటితోపాటు పిజిఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్క రించామని, వీటిని క్వాలిటీ డిస్పోజల్ చేయా లని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆదిశగా పనిచేయాలన్నారు. రీ సర్వే ను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది.రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం. కొత్తగా పాసుపుస్తకం జారీ చేయడంతోపాటు, దానికిజియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటినీ పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికా రులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహ రించాలని సూచించారు. ముఖ్యమం కృషి వల్ల రాష్ట్రంలో పెట్టు-బడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నా రని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టు-బడులపై ప్రతి కూల ప్రభావం చూపించే ప్రమాదముం టుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సి పాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీ-లో సభ్యు లుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతినెల లేదా రెండు నెలలకు ఒకసారి సమా వేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

## ఆస్తి పన్ను బకాయిదారులకు
# ప్రభుత్వం గుడ్ న్యూస్

**అమరావతి, (నినాదం):** ఆస్తి పన్ను బకాయిదారులకు ఏపీ కూటమి ప్రభుత్వం భారీగుడ్ న్యూస్ తెలిపింది. ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిల్లో రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య నిర్ణయం తీసుకుంది. ఈనెల ఆఖరు వరకు పెండింగ్ లో ప్రాపర్టీ టాక్స్ వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ మంగళవారం జీవో జారీ చేసింది. ప్రజల నుంచి భారీగా విజ్ఞప్తులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో కొన్నేళ్లుగా పేరుకు పోయిన కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై ప్రజలు, పన్ను బకాయి పడిన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# దక్షిణాదిలో డీలిమిటేషన్ కాక

## హుటాహుటిని ఢిల్లీకి పళనిస్వామి

**చెన్నై, (నినాదం):** దక్షిణాదిలో డీలిమిటేషన్ వ్యవహారం కాకరేపుతున్న తరుణంలో అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి, మాజీ సిఎం పళని స్వామి హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. ఇప్పటికే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో కేంద్రంపై పోరాటానికి దిగారు. ఇప్పటికే పార్లమెంట్ ఉభయసభల్లో డిఎంకె సభ్యులు పోరాటం చేస్తున్నారు. ఇటీవల చెన్నై వేదికగా దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రులు, డిప్యూటీ- సీఎంలు హాజరై తమ గళాన్ని తెలియజేశారు. డీలిమిటేషన్‌తో ఏర్పడే విపత్తును గురించి ప్రస్తావించారు. తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇదిలా ఉంటే డీలిమిటేషన్‌పై ఉద్యమం ఉధృతం అవుతున్న వేళ బీజేపీ అధిష్టానం అప్రమత్తం అయింది. తమిళనాడు అన్నాడీఎంకె ప్రధాని కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళినిస్వామికి కబురు పంపింది. దీంతో ఆయన అత్యవసరంగా దేశ రాజధాని ఢిల్లీకి బయల్దేరారు. ఢిల్లీలో బీజేపీ అగ్ర నేతలను కలిసే అవకాశం ఉంది. సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసే ఛాన్సుందని తెలుస్తోంది. అంతేకాకుండా వచ్చే ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో మరోసారి బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు ఉండే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఏఐడీఎంకె పార్టీ ఆఫీసును ఈపీఎస్ ప్రారంభించనున్నారు.

## జస్టిస్ వర్మ ఇంట్లో
## భారీగా నగదు రికవరీ..

**అఖిలపక్ష సమావేశానికి**
**పిలుపునిచ్చిన రాజ్యసభ చైర్మన్**



**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దీనిపై ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని కొందరు డిమాండు చేయగా జస్టిస్ వర్మను అభిశంసించాలని మరికొందరు సూచించారు. ఇది చాలా పెద్ద విషయమని, న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతీన్నదని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ సోమవారం అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చించేందుకు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అఖిలపక్ష సమావేశానికి పిలుపుని చ్చారు. ఈ వ్యవహారం తీవ్రమైనదిగా చైర్మన్ అభివర్ణిం చారు. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినట్లు చెప్పారు. వారి సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. 'జస్టిస్ వర్మ విషయంపై చర్చించేందుకు ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాను' అని మంగళవారం రాజ్యసభలో చైర్మన్ అన్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనదని, ఈ అంశంపై ఫ్లోర్ లీడర్లతో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B. NAGAR

I.A.NO. 1317 OF 2017 IN
O.S.No. 828 OF 2017

Between:
Mohammed Abdul Razzak
...Petitioner/Plaintiff
AND
Ravinder Singh Sarna & others
....Respondents/Defendants

To
Gumamgari Goverdhan Reddy,,
S/o G.Yadi Reddy, R/o Plot No. 68, Sushma Sai Nagar Colony, Vanasthalipuram, Ranga Reddy District.
.....Respondent/Defendant No.6

Please take notice that the above matter is posted to 01-04-2025 for your appearance either in person or through an advocate before the above Court on the above date by 10.30 AM, failing which you will be set exparte and the Court will decide the matter in your absence.

(BY ORDER OF THE COURT)

D.JAGADISHWAR RAO
P.RAJENDER REDDY K.VEMA REDDY
SMT. D.MANJULA
M.SANGAMESHWAR GOUD
ADVOCATES
Flat No.302,3rd Floor,
Owners Pride,Opp, Pizza Hut,
Road No.12,Banjara Hills
Hyderabad-500 034

IN THE COURT OF THE HON'BLE I AJCJ CUM VAJMF, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT:LB NAGAR

O.S. NO. 212 OF 2025

BETWEEN:
G.Vishnuvardhan Reddy and others
... Plaintiffs
And
1. The Thahasildar, Medipally Mandal , Medchal-Malkajgiri District
2. ALL CONCERNED.
... Defendants.
To
All Concerned

Whereas the Plaintiffs above named field the case against the Defendants for Declaration to declare them as Legal Heirs of Late. G.Sulochana @ Sulochanamma, and the same was posted to 08/04/2025. The "ALL CONCERNED" are therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//


J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,
Srilaxminagar, LB Nagar,
Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE III ADDL JR CIVIL JUDGE CUM III ADDE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS At: MALKAJGIRI
IN
0.5. No. 172 of 2025

Between:-
Smt C.Durga Malleswari, & Others
....Plaintiffs
AND
The Mandal Revenue Officer,
Keesara Mandal
All Concerned .....Defendant 1&2
To.
Whom so ever it may Concerned,
Whereas the Plaintiffs has filed the above said suit for Declaration Legal status praying this Hon'ble court to declare the Plaintiffs No.1 to 3 as Legal Heirs of Late Venkata Siva Nagaraja, who died intestate on 10-02-2021. That the above said suit is posted on 04-04-2025 at 10:30. A.M. before the above said Hon'ble court. If any Person or persons are having any interest, right or any objections they shall appear before the said Hon'ble Court by person or through Advocate, failing which the matter will be decided on merits.
(By the Order of the Court)

Sd/-Address:
DAVID ROBARTSON,
Advocate
Hno. 1-15-74/1, Venkatraopet, Alwal, Trimalgheery Post, Secunderabad 500015. Ph. 9393552249, 9848552249

## ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్‌కు
# ఎస్‌బీఐ రూ.37.16 లక్షల విరాళం




**హైదరాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు సామాజిక బాధ్యత పట్ల తమ అచంచలమైన నిబద్ధతను చాటుతూ, తెలంగాణ ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్‌కు రూ. 37.16 లక్షలు విరాళంగా అందజేశారు. ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, తెలంగాణ గౌరవ గవర్నర్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ చైర్‌పర్సన్ జిష్ణు దేవ్ వర్మకు రూ. 37,16,500 విలువైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం సైనిక్ వెల్ఫేర్ (తెలంగాణ) డైరెక్టర్ కల్నల్ రమేష్ కుమార్, డీజీఎం సీడీఓ జితేంద్ర కుమార్ శర్మ, సీఎస్ఓ కెప్టెన్ సంజయ్ అపాగే సమక్షంలో జరిగింది. గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఉదార చర్యను మెచ్చుకుంటూ, ఎస్‌బీఐ సిబ్బంది ఈ విరాళంతో ఇతర సంస్థలకు పౌరులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. యుద్ధ వీరులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఎస్‌బీఐ నిరంతరం అందిస్తున్న మద్దతును ఆయన కొనియాడారు. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఎస్‌బీఐ, దాని ఉద్యోగులు సమాజానికి తిరిగి ఇవ్వడంలో దేశ పురోగతికి తోడ్పడడంలో గట్టిగా నమ్ముతారని తెలిపారు. ఫ్లాగ్ డే ఫండ్‌కు ఎస్‌బీఐ ఎన్నో సంవత్సరాలుగా స్థిరంగా సహకరిస్తోందని, యుద్ధ వీరులు, వారి కుటుంబాలు, యుద్ధ వితంతు వుల పిల్లల సంక్షేమం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. రక్షణ సంస్థలలో సౌకర్యాలను మెరుగుపరచడా నికి సైన్యానికి మద్దతుగా తెలంగాణలో ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ అనేక ప్రముఖ కార్యక్రమాలను చేపట్టిందని ఆయన చెప్పారు. రాజేష్ కుమార్, గవర్నర్‌కు తెలియజేస్తూ, ఎస్‌బీఐ ప్రపంచంలోనే 4వ అత్యంత విశ్వసనీయ బ్యాంకుగా ర్యాంక్ పొందిందని, ఇది ప్రతి భారతీయుడు బ్యాంకుపై ఉంచే నమ్మకానికి నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ సర్కిల్‌లో 1204 ఎస్‌బీఐ శాఖలు ఉన్నాయని, ఇది బ్యాంక్ యొక్క విస్తృత పరిధిని సమాజ సేవకు దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన తెలిపారు. యుద్ధ వీరులు మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి నిరంతర మద్దతు అందిస్తామని సీజీఎం గవర్నర్‌కు హామీ ఇచ్చారు. ఈ రోజు ఈ విరాళం ద్వారా ఎస్‌బీఐ తన యొక్క సమాజ సేవా భావాన్ని దేశానికి సేవ చేసిన వారిపట్ల తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపింది.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా NALGONDA - RAVINDRA NAGAR COLONY బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 26.06.2025 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:

Muthoot Finance Ltd
Ground Floor, Plot No: 61, Ward No. 6 & Block No 4, Beet Market, Nearby NTR Statue, Nalgonda Town, Nalgonda District, Telangana State, Pin - 508001, Phone No - 09188902823, 09567263515.
Email id - mgnal2362@muthootgroup.com

"ఏదైనా సందేహం ఉంటే దయచేసి 1800 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# రహదారు పనుల్లో నిర్లక్ష్యం..!

- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గుత్తేదారు
- అసహనం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు
- కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులపై అధికారులు అలసత్వం
- శాంతినగర్ నుండి నడిగూడెం రహదారి నిర్మాణంలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- చనుపల్లి ,గోల్ తండా గ్రామ రైతుల ఆరోపణ



**కోదాడ/అనంతగిరి, మార్చి 25 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మాణాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకుంటుంది. ఇచ్చిన మాటకు ,ఎన్నికల్లో హామీలో చేసిన వాగ్దానాలకు కట్టుబడి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అనంతగిరి మండలానికి రహదారుల నిర్మాణానికి కోట రూపాయల నిధులను కేటాయించింది. ఈ క్రమంలోనే మండల అభివృద్ధిలో భాగంగా అనంతగిరి నుండి చనుపల్లి వరకు సుమారు 20 కోట్లతో రహదారి పనులను నిర్మాణం చేపట్టింది. శాంతినగర్ గ్రామం నుండి నడిగూడెం వరకు కూడా 28 కోట్ల రూపాయలతో రహదారుల పనుల నిర్మాణం జరుగుతుంది. ఇన్ని కోట్ల రూపాయలు నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం పనులను చేసేందుకు మంచి సంకల్పంతో ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ కారణంగా నాణ్యత లోపాలను పాటించటం లేదని అనంతగిరి మండలంలోని చనుపల్లి, గోల్ తండా గ్రామానికి చెందిన ప్రజలు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. సోమవారం చనుపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు అసహన వ్యక్తం చేస్తూ మీడియా ముందుకు వచ్చి అర్హతలను నిర్మాణంలో నాసిరకంగా నిర్మాణం చేస్తున్నారంటూ ఆరోపణలు చేశారు. మంగళవారం సైతం గోల్ తండా గ్రామానికి చెందిన పలువురు రైతులు సైతం బాహాటంగానే రహదారి నిర్మాణ పనులపై పెదవి విరుస్తున్నారు.

**చనుపల్లి గ్రామ రైతుల ఆరోపణ...**

అనంతగిరి మండల కేంద్రం నుండి చనుపల్లి వరకు సుమారు 20 కోట్లతో రహదారి నిర్మాణం చేపట్టారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెటీరియల్‌ను ఉపయోగించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.మరోపక్క రోడ్డు నిర్మాణంలో ఏర్పాటు చేసే కల్వర్టు లో ఎక్కడ ఇనుప సువ్వలు వాడలేదని రైతులు పేర్కొన్నారు.రహదారి నిర్మాణం కోసం రైతులను కలిసి మాట్లాడింది కూడా లేదని,ఇష్టానుసారంగా వ్యవసాయ పొలంలో మట్టిని తీసి ఎక్కువ మొత్తంలో రైతుల భూములు కోల్పోయే విధంగా రహదారి నిర్మాణం జరుపుతున్నారని తీవ్రంగా ఆరోపించారు.నాసిరకం మెటీరియల్‌ను,డస్ట్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. రోడ్డు పోసే క్రమంలో నాసిరకం మట్టి పోయడం వల్ల వర్షం వస్తే కొట్టుకపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోయారు.ఖమ్మం జిల్లా సరిహద్దు జక్కేపల్లి గ్రామం నుంచి చనుపల్లి గ్రామానికి రావడానికి సిసి రోడ్డుకు అప్రోచ్ లు లేవని,రోడ్డు ఎత్తు ఎక్కువ ఉండడంతో రోడ్డును ఎక్కేందుకు ప్రయత్నించే క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని,ముఖ్యంగా గ్రామంలో ఆంజనేయ స్వామి గుడికి వెళ్లే రహదారిలో అప్రోచ్ లేదని,అదేవిధంగా గ్రామపంచాయతీ వద్ద కూడా అప్రోచ్ లేకపోవడంతో పని నిమిత్తం గ్రామపంచాయతీకి వచ్చే వృద్ధులకు ఇబ్బందికరంగా మారుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు...

**గోల్ తండ గ్రామ రైతుల ఆరోపణ..**

.శాంతినగర్ నుండి నడిగూడెం వరకు సుమారు 28 కోట్లతో రహదారుల నిర్మాణా పనులు చేపడుతున్నారు. దీనిలో భాగంగా సదురు కాంట్రాక్టర్ కలవట్లు నిర్మాణాలు జరుపుతున్నారు. వీటిలో ఎక్కువగా డస్ట్ వాడుతున్నారని దీంతో భవిష్యత్తులో ప్రమాదాలు జరిగినప్పుడు కానీ వరదలకు పూర్తిగా కల్వర్టులు దెబ్బ తినే ప్రమాదం ఉందని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. కల్వర్టుల నిర్మాణాలు జరుపుతున్నప్పుడు కనీసం రైతులను పిలిచి మాట్లాడడం లేదని, ఇష్టం వచ్చినట్లుగా కాంట్రాక్టర్ రైతుల భూములలో కూడా తవ్వుతున్నారని అడిగితే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తున్న అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం కుంటుపడే అవకాశం ఉందని తక్షణమే జిల్లా స్థాయి అధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికార పార్టీ నేతలు కోరుతున్నారు...

**పనులలో ఎక్కడ రాజీపడటం లేదు**
**- ఆర్ అండ్ బిఏ ఈ సత్యనారాయణ**

అనంతగిరి మండలంలో జరుగుతున్న రహదారి పనులలో ఎక్కడ రాజీపడటం లేదు. పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం. కాంట్రాక్టర్ సైతం ఆదేశాలు జారీ చేశాం. కల్వర్టుల నిర్మాణాలు కూడా ప్రామాణికంగానే కడుతున్నాం. రైతులు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి.

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/92/2024 20-02-2025
Union Bank Of India
Versus
Ms Panuganti Tejaswi Mrs and Others

To
**(CD 1) Ms Panuganti Tejaswi D/o. Venkateswara Rao,** Flat No. 302, Libra Madhehally Enclave, # 1-1-1/18, Golconda X Roads, Musheerabad, Secunderabad, Hyderabad, Telangana-500 020.
**(CD 2) Mr. Panuganti Venkateswar Rao S/o Rajeswar Rao,** Flat 302, Libra Madhahally Enclave, #1-1-1/18, Golconda X Roads, Musheerabad, Secunderabad-500 020.
**(CD 3) Mrs. Panuganti Kavitha D/o. Venkateswara Rao,** Flat 302, Libra Madhahally Enclave, #1-1-1/18, Golconda X Roads, Musheerabad, Secunderabad-500 020.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)** in **OA/338/2022** an amount of **Rs. 36,74,590.22 (Rupees Thirty Six Lakhs Seventy Four Thousands Five Hundred Ninety And Paise Twenty Two Only )** along with pendentellite and future interest **@ 11.50%** Simple Interest Yearly w.e.f. **19/04/2022** till realization and costs of **Rs. 1,13,500/- (Rupees One Lakh Thirteen Thousands Five Hundred Only )** has become due against you (Jointly and severally/ Fully/ Limited).

**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

**4.** You are hereby ordered to appear before the undersigned on **10/04/2025 at 10:30 a.m.** for further proceedings.

**5.** In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **20/02/2025.**
Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/338/2024 20-02-2025
Union Bank Of India (Formerly Andhra Bank)
Versus
M/s Rikhil Garments and Others

To
**(CD 1) M/s Rikhil Garments, Ms Rikhil Garments** Rep. By Its Proprietor, Yalamanchi Purnananda Prasad, Flat No.302, Sai Jyothi Enclave, (H.No. 2-22-285/3, Plot No.130, Bhagyanagar Colony, Kukatpally, Hyderabad, Telangana-500072. **Also At: M/s Rikhil Garments, Factory At:** Plot No.57 And 60, Kalyannagar, Bala Nagar Mandal, Medchal-Malkajgiri District, Telangana-72.
**(CD 2) Yalamanchi Purnananda Prasad S/o Y. Sobhanadri Apparao,** Occ: Business, 2-22-1/130, Plot No.302, Sai Jyothi Enclave, Bhagyanagar Colony, Kukatpally Mandal, Medchal-Malkajgiri District ,Telangana State.
**(CD 3) Mrs. Kavitha Chennareddy W/o Y. Purnananda Prasad,** Occ: Business, Flat No. 302, Sai Jyothi Enclave, (H.No. 2-22-285/3, Plot No.130) Bhagyanagar Colony, Kukatpally Mandal, Medchal-Malkajgiri.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)** in **OA/178/2020** an amount of **Rs. 1,52,08,480.00 ( Rupees One Crore Fifty Two Lakhs Eight Thousand Four Hundred Eighty Only )** along with pendentellite and future interest **@ 15.55 %** Simple Interest Yearly w.e.f. **10/06/2020** till realization and costs of **Rs, 2,25,000/- (Rupees Two Lakh Twenty Five Thousands Only)** has become due against you (Jointly and severally/ Fully/ Limited).

**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

**4.** You are hereby ordered to appear before the undersigned on **10/04/2025 at 10:30 a.m.** for further proceedings.

**5.** In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **20/02/2025.**
Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

# కూలీలపైకి దూసుకెళ్లిన లారీ

**- పత్తి గింజల బస్తాలు పడి ఇద్దరు మృతి - టేకుమట్ల మండలంలో విషాదం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పొట్టకూటి కోసం కూలీ పనికి వెళ్లిన కూలీలను మృత్యువు వెంటాడింది. లారీ రూపంలో వచ్చిన మృత్యువు రెండు నిండు ప్రాణాలను బలితీసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్‌లో ఈ ఘటన చోటుకుంది.ఈ ప్రమాదంలో రామకృష్ణాపూర్‌కు చెందిన మోకిడి పూలమ్మ, సంధ్య అనే ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే...టేకుమట్ల మండలం రామకృష్ణపూర్(టి)కి చెందిన మోకిడి పూలమ్మ, మోకిడి సంధ్య, మరికొంత మంది కూలీలలో కలిసి పొలంలో కల్తులు తీసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో చిట్యాల మండలం శాంతినగర్ సమీపంలోని పత్తి మిల్లు నుంచి పత్తి గింజల లోడ్ తో టేకుమట్ల వైపు వస్తున్న లారీ రామకృష్ణపూర్(టి) గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద అదుపుతప్పి వరి పొలంలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈ క్రమంలో వరిపొలం పనులు చేస్తున్న పూలమ్మ, సంధ్యపై లోడ్ లారీ పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ జేసీబీల సాయంతో లారీ, మృతదేహాలను బయటకు తీశారు. సంధ్యకు ఇద్దరు చిన్నపిల్లలు ఉండగా, పూలమ్మకు ఓ కూతురు, మానసిక వికలాంగురాలు ఉంది. ఈ ఘటన టేకుమట్ల గ్రామంలో విషాదం నింపింది. అప్పటి వరకు తమ కళ్ల ఎదుటే పని చేసుకుంటు ప్రమాదంలో మృతి చెందడంతో తోటి కూలీలు కన్నీటి పర్యంతమయ్యారు.

## గంజాయి మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

**- గంజాయి నిధితులకు సిఐ కౌన్సిలింగ్**



**కోదాడ,మార్చి 25(నినాదం న్యూస్) :** బంగారు భవిష్యత్తు ఉన్న యువత గంజాయి మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోదాడ పట్టణ సిఐ శివ శంకర్ నాయక్ సూచించారు. మంగళవారం పట్టణానికి చెందిన పలువురు గంజాయి నిందితులను పిలిపించి స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. గంజాయి అమ్మడం నేరమని గంజాయి తాగడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మరోసారి గంజాయి కేసులో పట్టుబడితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని పట్టణ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా సిఐ కోరారు. ప్రస్తుతం ఐపీఎల్ నడుస్తున్నందున బెట్టింగులకు కూడా పాల్పడవద్దని, యువత బెట్టింగులకు పాల్పడి తమ జీవితాలను నాశనం

HFS | Hiranandani Financial Services
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. (022)-25763623. CIN No.: U65999MH2017PTC291060

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు) అనుబంధం-4 ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,** (ఇకమీదట HFS రిఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు కంపెనీ యొక్క అధీకృత అధికారిచే దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)కు జారీ చేసిన **డిమాండ్ నోటీసు(ల)** ప్రకారము సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత(ల)కు/ సహ రుణగ్రహీత(ల)కు/ హామీదారు(ల)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే HFS వారికి చెల్లించవల్సిన దిగువ తెలిపిన రుణబకాయి మొత్తం దానిపై వడ్డీతో ఛార్జీకి లోబడియుండును.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ సహ రుణగ్రహీత పేరు మరియు చిరునామా | సెక్యూర్డ్ ఆస్తులు తనఖా ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | **కస్టమర్ ఐడి: 11972 క్రింద లోన్ ఎక్స్‌పోజర్ LAN : 4375036101002999 & 4375036101015127** 1) మర్యం కలెక్షన్ (రుణగ్రహీత) 2) మోహమ్మద్ నసీం ఉద్దీన్ (సహ- రుణగ్రహీత) 3) షబానా బేగం (సహ- రుణగ్రహీత) క్ర.సం.1, 2 & 3 చిరునామా : ఇం.నెం.21-1-808 నుండి 810, అబ్దుల్ టెక్స్‌టైల్ మార్కెట్, హైదరాబాద్, తెలంగాణ (ఇండియా)-500002 మరియు ఇం.నెం.19-2-11/31/బి, మిశ్రి గంజ్, కాలాపత్తర్ హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500064. | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, చందులాల్ బరదరి లోపల కాలాపత్తర్ మిశ్రిగంజ్ వద్ద గల 58.00 చ.గ.లు లేదా 48.49 చ.మీ.లకు సమానమైన భూమి విస్తీర్ణం నిర్మింత ఏరియా కలిగి కొత్త మున్సిపల్ నెం.19-2-11/31/బి (పిటిఐ నెం.1101903618) (పాత పోర్షన్ ఇంటి నెం.19-2-11/31) గల ఇంటి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : రోడ్, దక్షిణం : ఇం.నెం.19-2-11/31 యొక్క పోర్షన్, తూర్పు : పొరుగువారి ఇంటి నెం.19-2-11/31/, పడమర : పొరుగువారి ఇల్లు. భూమికి జత చేయబడిన ఏవైనా లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో వాటిపై కట్టడాలతో భూమికి ఏవైనా జత చేయుటకు శాశ్వతంగా బిగించిన వాతో కలిపి. | తేది: **16.01.2025** రూ. **28,65,111/-** (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల అరవై ఐదు వేల ఒక వంద పదకొండు మాత్రమే) | **21.03.2025** |
| 2. | **కస్టమర్ ఐడి: 9812 క్రింద లోన్ ఎక్స్‌పోజర్ LAN : 4375034101002321 & 4375034101012530** 1) శ్రీ కనక దుర్గ పాట్ షాప్ (రుణగ్రహీత) 2) కాసుల లావణ్య (సహ- రుణగ్రహీత) 3) కాసుల చంద్రకాంత్ (సహ- రుణగ్రహీత) 4) కాసుల శ్రీనివాస్ (సహ- రుణగ్రహీత) క్ర.సం.1, 2, 3 & 4 చిరునామా : ఇం.నెం.18-7-128, గౌలిపుర, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500053 **మరియు** 23-1-494, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రక్కన, బీబీ బజార్, హైదరాబాద్, తెలంగాణ (ఇండియా)- 500053. | హైదరాబాద్ (కొత్త ఎంసిహెచ్ నెం.18-7-127 & 128/3) (పిటిఐన్ నెం.1071800146 ప్రకారం) కుమార్వాడీ గౌలిపుర వద్ద గల 95.00 చ.గ.ల విస్తీర్ణం పోర్షన్ నం.4గా మార్కు చేసిన ఇం.నెం.18-7-127 & 128 యావత్తు సరిహద్దులు : ఉత్తరం : లేన్, దక్షిణం : పొరుగువారి ఇల్లు, తూర్పు : పొరుగువారి ఇంటి నెం.18-7-129, పడమర : పొరుగువారి ఇం.నెం.18-7-126. భూమికి జత చేయబడిన ఏవైనా లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో వాటిపై కట్టడాలతో భూమికి ఏవైనా జత చేయుటకు శాశ్వతంగా బిగించిన వాతో కలిపి. | తేది: **16.01.2025** రూ. **36,11,495/-** (రూపాయలు ముప్పై ఆరు లక్షల పదకొండు వేల నాలుగు వందల తొంబ్బై ఐదు మాత్రమే) | **24.03.2025** |

ప్రదేశం : హైదరాబాద్, తెలంగాణ
తేది : 26.03.2025
సం/-
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

# జీవితాన్ని ప్రేమించండి..
# మత్తును దూరంగా ఉంచండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి




**హైదరాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్):** జిల్లా న్యాయ సేవాసంస్థ, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ఫలితాల గూర్చి ప్రవేట్ స్కూల్ విద్యార్థులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి, ఇతర న్యాయమూర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఇష్టమైన పదార్థాలు తినడం, మనసుకు నచ్చిన సంగీతం వినడం వలన ఎంత ఆనందం కలుగుతుందో, అలాంటి సంతోషం, ధైర్యం, ఆత్మవిశ్వాసం వంటి భావనలు మాదకద్రవ్యాల వలన కలిగి ఆనంద డోలికల్లో తేలియాడేలా మాదకద్రవ్యాలు ప్రేరేపిస్తా యన్నారు. ఒకసారి తీసుకున్నాక వాటి ప్రభావం తగ్గగానే తిరిగి మాదకద్రవ్యాలు సేవించే వరకు కుదురుగా నిలబడనీయవు, క్రమంగా మనసును, మనిషిని పూర్తిగా లోబర్చుకుంటాయన్నారు. రంగారెడ్డి జిల్లా ఫస్ట్ అడిషనల్ జడ్జి డాక్టర్ పట్టాభి రామారావు మాట్లాడుతూ.. మారకద్రవ్యాలు ఆరోగ్యానికి, సమాజానికి, దేశానికి అపాయం కలిగిస్తాయన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వలన వ్యక్తి శారీరకంగా, మానసికంగా నష్టపోతారన్నారు. మత్తు పదార్థాలు మనిషి గుండె, కాలేయం, మెదడు, ఊపిరితిత్తులను తీవ్ర ప్రభావితం చేస్తాయన్నారు. మత్తు పదార్థాల వలన అసాంఘిక కార్యక్రమాలు పెరిగే అవకాశం ఉందన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శ్యాండిల్య ఐపీఎస్ మాట్లాడుతూ.. పిల్లలకు స్వాతంత్రం ఇవ్వడమే కాదు, దాన్ని వాళ్ళు ఎలా వినియోగించుకుంటున్నారో అన్న విషయంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. పిల్లలు సమాజంలో జరిగే మంచికన్నా చెడుకే అధిక ప్రాధాన్యత వచ్చే అవకాశం ఉందన్నారు.ఏది మంచి, ఏది చెడు అని తల్లిదండ్రులే పిల్లలకు విడమర్చి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ క్లబ్ గవర్నర్ గంప నాగేశ్వరరావు, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజిరెడ్డి, మల్టిపుల్ లియో కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, పావనీయ విద్యాసంస్థల డైరెక్టర్ వసుధ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలకు తమ అమూల్యమైన సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## నూరు శాతం పన్నులు
# వసూలు చేయాలి

**- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్**

**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్) :** మార్చి 31 లోపు నూరు శాతం పన్నులు వసూలు చేయాలని కోదాడ పట్టణ మున్సిపాలిటీ అధికారులకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ సూచించారు. మంగళవారం పట్టణంలోని కోదాడ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కోదాడ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్, పన్నులు వసూలు, త్రాగునీటి సరఫరా గురించి మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... కోదాడ పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీం కింద 1300 మంది రెగ్యులరైజ్ చేసుకున్నారని ఈ అవకాశం ఈనెల 31 వ తారీకు వరకు ఉన్నదని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన 25% రిజర్వు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కార్యాలయం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.వేసవిలో అన్ని వార్డులలో త్రాగనీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున నూరు శాతం పన్ను వసూలు చేసేందుకు కృషి చేయాలని, .ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన ప్లాట్ ల క్రమబద్దీకరణ గడువు లోపు పీజు చెల్లించి రిబేట్ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అదరపు కలెక్టర్ కోదాడ పట్టణ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,మేనేజర్ రమేష్, డిఈఈ సాయి లక్ష్మి, జూనియర్ అకౌంట్స్ అధికారి శారద, రెవెన్యూ అధికారి అనిత ,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఎం ప్రసాద్, ఇన్స్పెక్టర్ పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# కానరాని ఆర్థిక పునరుత్తేజం!

ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడిరది. ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తే తప్ప ఆర్థిక రంగం బలపడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి దిగజారుతున్నాయి. కేవలం పన్నులు మీద ఉన్న శ్రద్ధ మరోదానిపై కనిపించడం లేదు. ప్రతిదీ పన్నుల కింద జమకట్టం, బ్యాంకుల వడ్డింపులు, వడ్డీల తీరు కారణంగా సామాన్యులకు జీవించడం కష్టంగా మారుతోంది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. డిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. పుస్తెలు చేయించాలంటేనే భయపడే రోజులు దాపురించాయి. అదేపనిగా బంగారం,వెండిధరలు పెరిగి పోతున్నాయి. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళ్లు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది. బ్యాంకులు ఎగవేతదారులను వదిలి సామాన్యుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా..పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు కూడా ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా మనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 85 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. అనేక అవాంతరాల మధ్య క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థిక రంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచం లోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం. వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగగా మన దేశీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి. మనం పండిస్తున్న మిర్చి, పసుపు, పత్తి లాంటి పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. ఇక్కడి ఉత్పత్తులు ప్రజలకు చేరాలి. ప్రభుత్వం సరైన మార్కెంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గితే తప్ప రియల్ రంగం పుంజుకోదు. ఇవన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఆర్థికరరంగం గాడిన పడదు.


## దిగుమతులపై ఆధారపడితే ముప్పే

న్యూఢిల్లీ :

ప్రపంచ సరకుల మార్కెట్లలో రష్యాది ప్రధాన పాత్ర కావడంతో అక్కడి కుదుపులన్నీ మనపై ప్రభావం చూపక మానవు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద సహజవాయు ఎగుమతిదారు రష్యా. రెండో అతి పెద్ద చమురు ఎగుమతిదారూ ఆ దేశమే. ఆ దేశ జీడీపీలో అయిదోవంతు వీటి పుణ్యమే. ప్రపంచ చమురు దిగుమతుల్లో 12 శాతం రష్యా నుంచే వస్తాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలైనప్పటి నుంచి ముడి చమురు ఫ్యూచర్లు 26 శాతం పైగా పెరిగాయి. గత డిసెంబర్‌లో బ్యారల్ 70 డాలర్లున్న అంతర్జాతీయ ముడి చమురు ధర ఇప్పుడు దాదాపు రెట్టింపు అయింది. చమురు అవసరాల్లో 85 శాతానికి దిగుమతులపైనే ఆధారపడ్డ దేశం మనది. ఇప్పుడిక ముడిచమురు దిగుమతి ఖర్చు భారీగా పెరుగుతుంది. చమురు కోసం రష్యాపై ఆధారపడ్డ పాశ్చాత్య దేశాలు తంటాలు పడుతున్నాయి. చమురు ధరల కారణంగా పెరిగే ఆ ఖర్చు ప్రభావం సరకుల రవాణా మీద పడుతుంది. సరకుల రేట్లకు రెక్కలొస్తాయి. ఆహార ధరలు పెరుగుతాయి. గోధుమలు, మొక్కజొన్న, బార్లీ ప్రపంచ ఎగుమతుల్లోనూ రష్యా, ఉక్రెయిన్లది గణనీయమైన పాత్ర. వాటి రేట్లూ పెరుగుతున్నాయి. మన ఎరువుల దిగుమతుల్లో దాదాపు 17 శాతం పొటాష్, 60 శాతం ఎన్పీకే ఎరువులు రష్యావే. ఈ క్రమంలో దిగుమతులపై ఆధారపడ్డ మనం ధరల దాడిని ఎదుర్కోవాల్సి వస్తోంది.

## సకల జీవరాశుల సంక్షేమం

ప్రతి రోజూ– తనకు సంబంధం లేని మనిషి క్షేమం కోరి హృదయపూర్వక ప్రార్థన చేసే వ్యక్తికి అదే ఆరోగ్యం, ఆనందం! వాటి కోసం అతడు ఎక్కడికీ వెళ్లనక్కరలేదు. అలా ప్రార్థన చేస్తున్నప్పుడే, శరీరంలో మార్పులు కలుగుతాయి. మనసులో చక్కటి భావ ప్రకంపనలు ఏర్పడి, ధ్యానంగా మారి, రోగాల్ని దూరం చేస్తాయి. ఇది యోగుల బోధ.సర్వుల హితం కోరడంలో ప్రేమ ఇమిడి ఉంటుంది. ఎవరి కోసం వారే ఉంటే, ఆ జీవితం నిష్ఫలం. దానికి ప్రాముఖ్యం, అర్థం ఉండవు. మనిషి జీవితం ఏ క్షణం నుంచి ఇంకొకరి కోసం సాగుతుందో, ఆ క్షణం నుంచే సేవాభావం వెలుగొందుతుంది. సేవ కేవలం హృదయానికి సంబంధించినదై ఉండాలి. దాన్ని ఆలోచనలు, మాటలు అనుసరించాలి. ఆలోచనను హృదయం ఎప్పుడూ మంచి దారిలోనే నడిపిస్తుంది. హృదయం ఒక దిక్సూచి. ప్రేమకు అది కేంద్రస్థానం. సేవ, ప్రేమల్ని మనిషి కళలుగా నేర్చుకోవాలి. అదే సమగ్ర జీవిత కళ. అహంకారాన్ని విడనాడాలి. ఉపనిషత్తులకు ప్రాధాన్యాల పట్టిక ఉంది. అందులో అన్నింటికన్నా ముందు ఉండేది మానవత్వమే.సకల జీవరాశులూ చల్లగా ఉండాలన్న భావన పెరిగేకొద్దీ, మనిషి అసలైన ఆనందానికి అర్థం తెలుసుకుంటాడు. అటువంటి నామస్మరణ ఉన్న చోట, మంచి వెల్లివిరుస్తుంది. అప్పుడే రుషులు సంతోషిస్తారని, దేవతలు దీవిస్తారని ఉపనిషత్ వాక్యం!



# పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తేవాలి

## ఎక్సైజ్ సుంకాలు తగ్గించుకోవాల్సిందే

## పన్నులపై ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి

**పన్నుల వ్యవస్థలో సహేతుకమైన మార్పులు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ జనాన్ని దోచుకోడం మానుకోకుంటే సమాజంలో అస్థిరతకు కారణం కాగలదు. పెట్రోల్, డీజెల్, వంటగ్యాస్‌పై పన్ను అక్కడికక్కడే చేతికి వచ్చి ఖజానాలను నింపుతాయి కాబట్టి వాటిని తగ్గించుకోడానికి పాలకులు వెనకాడుతున్నారు. అనుత్పాదక రంగాలకు అతిగా ఖర్చు పెట్టడం మానుకోవాలి. ఓట్లను రాబట్టే పథకాలను పక్కన పెట్టాలి.**




**న్యూఢిల్లీ, నినాదం:**

వస్తు, సేవల పన్ను నుంచి పెట్రోల్, డీజెల్‌ను మినహాయించడంలో ఆంతర్యం వాటి మీద తాము ఎప్పుడుబడితే అప్పుడు పన్నులను విధించి రాబడి పెంచుకోవాలన్న దురుద్దేశ్యం తప్ప మరోటి కానరాదు. ఇంధన ధరలను అదుపు చేయడంతో పాటు, సామాన్యులకు కూడా ధరలు అందుకునేలా ఉండాలి. పెట్రోట్, డీజెల్‌పై కేంద్రం వసూలు చేస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించుకోడం సరైన నిర్ణయంగా గుర్తించాలి. అదేపనిగా పన్నుల రూపంలో ప్రజలను దోచుకోవడం తగదని గుర్తించాలి. అసలే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రజలపై భారాలు మోపడం సరికాదని పాలకులు గమనించాలి. పెట్రోలులపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించుకుంటేనే ఆ మేరకు వీటి ధరలు తగ్గి ప్రజలకు కొంతమేర ఉపశమనం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం విధించే స్పెషల్ సుంకాలలో రాష్ట్రాలకు వాటా వుండదు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తన ఆదాయానికి ఈ స్పెషల్ సుంకాల విధింపుపై ఆధారపడడం ఎక్కువైంది. ఇలాంటి సుంకాలతో భారం మోపే బదులు పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవడం మంచిది. కానీ తాజాగా ఎంపిల జీతభత్యాలను, పెన్షన్లు పెంచుకున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. పెట్రోల్ చిల్లర ధరలో 54 శాతం కేంద్ర, రాష్ట్రాలు విధించే పన్నుల కిందే పోతుంది. అలాగే డీజెల్ ధరలో 49 శాతం ఈ పన్నులే వుంటాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ప్రతి లీటర్ వద్ద రూ. 32.9 మేరకు ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్నది. అలాగే డీజెల్ మీద రూ. 31.8 తీసుకుం టున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే అమ్మకపు పన్ను లేదా విలువ ఆధారిత పన్నులు ఇందుకు అదనంగా వుంటాయి. జిఎస్టీ పేరుతో ఇప్పటికే వాయింపులు ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. నేలవిడిచి సాము చేసే పద్దతిని విడనాడాలి.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజెల్‌పై తాము వసూలు చేసే పన్నులను గణనీయంగా తగ్గించుకోగలిగితే ప్రజలపై భారం తగ్గి వాటిని సునాయాసంగా కొనుగోలు చేయగలుగుతారు.**


దేశంలో వినియోగిస్తున్న చమురులో 85 శాతం దిగుమతి చేసుకుంటున్నదే. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలేవీ ఫలించలేదు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఓఎన్‌జిసి కష్టపడి శోధించిన చమురు, గ్యాస్ నిక్షేపాలను పూర్తి స్థాయిలో వెలికి తీయకుండానే ఈ రంగంలో ప్రైవేటుకు అవకాశం కల్పించారు. దానితో ప్రైవేటు కంపెనీలకు మేలు చేసిన వారు అవుతున్నారు. ఈ లెక్కన త్వరలోనే దేశంలో పెట్రోల్, డీజెల్ ధరలు కనీసంగా రూ.115 లకు చేరే ప్రమాదమున్నది. ప్రభుత్వాలు తమ దోపిడీ విధానాలను పక్కన పెట్టి ప్రజలను పన్నుల భారం నుంచి తప్పించాలి. దుబారా తగ్గించుకోవడం చేయాలి.

# జాతీయ జలవిధానంపై స్పష్టత రావాలి

**వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. గత యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కన వస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని రావడంలో పాలకులు విఫల మయ్యారు.**

## నదుల అనుసంధానం ఎజెండా కావాలి

**న్యూఢిల్లీ, నినాదం:**



దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడిరది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడిరది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడిరది. ఈ రకమైన వివాదాల్ని ముమ్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థవంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడిరది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃన ప ంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి.

**కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి.**

**ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు.**

ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జల విధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం.

బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడి పెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.

# పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి

## ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి

న్యూఢిల్లీ, నినాదం:

మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహదపడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమధనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి బృహత్ ప్రయత్నం సాగడం ముఖ్యం. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీ య విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు– ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి.

# పథకాల అమలుకు చర్యలు

- రెండు రోజుల సదస్సులో దిశా నిర్దేశం
- కలెక్టర్ సదస్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడి



**అమరావతి, మార్చి25(నినాదం న్యూస్):** సంక్షేమ అభివృద్ధి పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల సాధనకు కలెక్టర్లకు తగిన దిశానిర్దేశర చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. అదే విధంగా ఆయా పథకాలు, కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఈరెండు రోజుల సమావేశంలో కృషి చేయడం జరిగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా నిర్దేశిరచుకున్న లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశనర చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి స్థాయి అధికారిని జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగిందని చెప్పారు. ఈసమావేశంలో జిల్లాల వారీగా జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి కలెక్టర్లు ప్రెజెంటేషన్ ఇస్తారని సిఎస్ చెప్పారు.అదే విధంగా వాట్సాప్ గవర్నెన్స్,గ్రీవియెన్స్ రిడ్రస్సల్ విధానం, భూ సంబంధిత అంశాలు,సమ్మర్ కార్యాచరణ ప్రణాళికపై చర్చించడం జరుగుతుందని అన్నారు. పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆలక్ష్య సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు- జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభమైంది.ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్తా,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌పై బహిరంగ వ్యాఖ్యలు సరికాదు


- చంద్రబాబు, పవన్ కేంద్రంతో టచ్‌లోనే ఉన్నారు
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్య



**రాజమండ్రి, మార్చి25(నినాదం న్యూస్):** నియోజకవర్గాలు పునర్విభజనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేంద్రంతో అంతర్గతంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉన్నాం కాబట్టి ఈ వ్యవహారంపై బహిరంగంగా మాట్లాడ కూడదని పేర్కొన్నారు.. జనాభా విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ముందు నుంచి చాలా క్రమశిక్షణ పాటించాయి.. ఇప్పుడు జనాభా పేరుతో సీట్లు తగ్గించడం సరికాదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడాడు.. మరో మూడేళ్ల తర్వాత అధికారంలోకి వస్తానని జగన్ అంటున్నాడు.. జగన్ వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకే అంటూ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయి.. జగన్ హయాంలో పంటలకు ఇన్సూరెన్స్ కూడా చెల్లించక రైతులు వేల కోట్ల నష్టపోయారు.. జగన్ హయాంలో గ్రామాల్లో ఒక రోడ్డు కూడా వేయలేదని విమర్శించిన ఆయన.. జగన్ మళ్లీ జైలు ఊచలు లెక్కించాల్సిందే అన్నారు.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం సహాయ నిధి నుంచి ప్రజలను ఆదుకుంటున్నాం.. మేలో తల్లికి వందనం, జూన్ లో అన్నదాత సుఖీభవ అమల చేయబోతున్నాం.. రానున్న పుష్కరాలకు రాజమండ్రి చుట్టు-పక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందెల ప్రణాళికలు వేస్తున్నామని వెల్లడించారు.. రాజమండ్రిలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరగబోతుంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో ఇప్పటికే మాట్లాడానని తెలిపారు.. గతంలో వైసీపీ కార్యాలయానికి రాజమండ్రిలో అధికారులు తక్షణమే స్థలం ఇచ్చేశారు.. కానీ, టీ-డీపీ కార్యాలయం కోసం స్థలం అడుగుతుంటే అధికారులు ఇవ్వడం లేదని గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు.

# జగ్గయ్యపేటలో భారీ అగ్ని ప్రమాదం

- మిర్చి కోల్డ్‌స్టోరేజీలో చెలరేగిన మంటలు



**అమరావతి, మార్చి25 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జగయ్యపేట మండలం తొర్రగుంట పాలెంలోని మిర్చి కోల్డ్ స్టోరేజీ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి గిడ్డంగి మొత్తానికి వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. దీంతో మిర్చి నిల్వలు దగ్ధమవుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గోడౌన్‌లో సుమారు రూ.12 కోట్ల విలువైన మిర్చి నిల్వలు ఉన్నట్లు సమాచారం. కాగా, గోదామ్‌లో మొత్తం 40 వేల మిర్చి బస్తాలు ఉన్నాయని సమాచారం. అన్నీ కాలిబూడిదయ్యాయి. పొగ, మిర్చి ఘాటుతో పరిసర గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తుమ్ములు, దగ్గుతో గ్రామస్తులు అవస్తలు పడుతున్నారు.

# లిక్కర్ స్కామ్ పేరుతో కుతంత్రాలు

- ఏదో రకంగా జగన్‌ను అరెస్ట్ చేసే కుట్ర
- ఎంపి శ్రీకృష్ణదేవరాయలుపై మండిపడ్డ పేర్నినాని



**అమరావతి, మార్చి25(నినాదం న్యూస్):** ఏపీలో లేని లిక్కర్ స్కాం పేరు చెప్పి కూటమి ప్రభుత్వం ఏదో ఒక రకంగా తప్పుడు ఆరోపణలతో మాజీ సీఎం వైఎస్ జగన్ ను అరెస్ట్ చేయాలని చూస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎక్సైజ్ శాఖలో ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి గతంలో తనను బెదిరిస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తులకు విన్నవించారని.. ఇప్పుడు ఆయనను బెదిరించి తప్పుడు స్టేటెమెంట్ లు తీసుకున్నారన్నారు. అమాయకుల పేర్లు చెప్పి ఏదో ఒక రకంగా జగన్ ను ముద్దయిని చేయాలని చూస్తున్నారన్నారు.. ఏదో ఒక రకంగా జగన్ ను అరెస్ట్ చేయాలనే ఉద్దేశ్యమే వారిలో కనిపిస్తోందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. టీడీపీ గూటికి చేరి చిలక పలుకులు పలుకుతున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మీ పేరు లేకపోయినా.. ఎవరి పేరు మీద మీరు పెట్టుబడులు పెట్టారో మీ అంతరాత్మను తెలుసన్నారు.. తప్పుడు వాంగ్మూలాలతో కౌరవ సభలో మాట్లాడినంత మాత్రాన జంకేది లేదన్నారు. చిలక పలుకులు పలుకుతున్న కృష్ణదేవరాయలు స్కిల్ స్కాంలో చంద్రబాబుకి ఇచ్చిన ఈడీ, ఐటీ నోటీ-సులపై కూడా మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఏపీలో లిక్కర్ వ్యాపారం జరిగినప్పుడు ఏం తప్పులు జరిగాయని మీరు అనుకుంటున్నారు.. ఆ సమయంలో మీరు వైసీపీలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు.. గతంలో డిస్టలరీలకు చెల్లించిన రేటెంత.. ఇప్పుడు చెల్లిస్తున్న రేటెంత..అంటూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై పేర్నినాని ప్రశ్నల వర్షం కురిపించారు .. ఇవాళ మద్యం షాపులను వచ్చిన వారి దగ్గర నుంచి బెదిరించి లోబరచుకున్నారని ఆరోపించిన ఆయన.. ఎమ్మెల్యే నుంచి సీఎం వరకు దండుకుంటు-న్నారు.. ఆఖరికి గీత కార్మికులకు ఇచ్చిన షాపులు కూడా బలవంతంగా లాక్కుంటు-న్నారని విమర్శించారు.. మీ సీఎం చంద్రబాబుకు ఇచ్చిన ఐటీ నోటీసులపై కూడా మాట్లాడాలి.. ఈడీ నోటీసు సగంలో ఎందుకు పక్కనపెట్టారో చెప్పాలి.. చంద్రబాబు పీఏ శ్రీనివాస్ లీలలు కూడా అడగండి.. స్కిల్ స్కాం స్టార్ట్ అవగానే ఆయన ఏమై పోయారు.. అప్పుడు ఎక్కడికి వెళ్ళారు.. ఎప్పుడు వచ్చారు.. ఏం చేస్తున్నారు.. ఇవన్నీ అడగాలని మాజీ మంత్రి పేర్నినాని సూచించారు..

# ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ

- మేలో తల్లికి వందనం అమలు
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి
- 2027కు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి ప్రాజెక్టు 2027లోగా పూర్తి
- ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి
- విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం





**అమరావతి, మార్చి25(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే పక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారు మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు- తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు, సిఎస్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎం తపన

- 22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్
- జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు
- భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి
- రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, మార్చి25(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహార మని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటు-వంటి నష్టం కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ -టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీఆర్వోల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కరామవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు- దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు-ందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది. రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. వీటితోపాటు పిజిఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్కరించామని, వీటిని క్వాలిటీ డిస్పోజల్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆ దిశగా పని చేయాలన్నారు. రీ సర్వేను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది. రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం. కొత్తగా పాసుపుస్తకం జారీ చేయడంతో పాటు, దానికి జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీ-లో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే..

# రాజధాని నిర్మాణంలో ఆలస్యం

- ఇంతవరకు రాజధానిలేని రాష్ట్రంగా ఏపీ
- అమరావతిలో పర్యటించిన మంత్రి నారాయణ



**అమరావతి, మార్చి25(నినాదం న్యూస్):** రాష్ట్ర విభజన జరిగి సుమారు తొమ్మిదేళ్లు అవుతున్నా ఇంకా ఏపీకి రాజధాని లేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాజధాని నిర్మాణం మరింత ఆలస్యమైందని మంత్రి నారాయణ అన్నారు. ఏపీ రాజధాని అమరావతిలో నారాయణ మంగళవారం పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. గత టీడీపీ హయాంలో రూ. 43 వేల కోట్లకు టెండర్లు పిలిచామని, అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. కానీ గత ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొదట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ.. ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించామన్నారు. 186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారులకు 1440,ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హై కోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుందన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నారాయణ తెలిపారు. ప్రజలపై ఒక్క పైసా భారం కూడా లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, వరల్డ్ బాంక్.. ఎడిబి నుంచి రుణాలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత. అప్పు తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజల డబ్బు వృధా చేస్తున్నారని ప్రతిపక్షం చెబుతోందని.. ఇది సరికాదని మంత్రి అన్నారు. మరోవైపు విశాఖ జిల్లా, భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై నాలుగు రోజుల క్రితం విశాఖ స్థానిక నేతలతో చర్చించామన్నారు. వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని తెలిపారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని.. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# సిస్కోతో ఒప్పందం చేసుకున్న మంత్రి లోకేశ్



**అమరావతి, మార్చి25(నినాదం న్యూస్):** ఐటీ, అడ్వాన్స్డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం సిస్కోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కో-ఏపీఎస్ఎస్ డీసీ ఎంవోయు జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 50 వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారు. విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంవోయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తోంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్దతునిచ్చే ఫైండ్ యువర్ సెల్ఫ్ ఇన్ ద ఫీచర్ (ఎఫ్‌వైఐఎఫ్) వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది.

# పెట్రో ధరలపై పన్ను తగ్గింపు ఏమయ్యింది

- కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన షర్మిల

**విజయవాడ, మార్చి25(నినాదం న్యూస్):** ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. పక్కనున్న రాష్ట్రాల్లో కంటే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కూటమిని గెలిపిస్తే ఇంధనంపై పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈరోజు పెట్రోల్ ధర రూ. 109.60 పైసలు, డీజిల్ ధర రూ 97.47 పైసలుగా ఉందన్నారు. పక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో లీటరు పెట్రోల్ ధర రూ.100.86 పైసలు, డీజిల్ ధర రూ.92.39పైసలని తెలిపారు. అంటే తమిళనాడుతో పోల్చితే మన దగ్గర పెట్రోల్ మీద 9 రూపాయలు, డీజిల్ మీద 5 రూపాయలు ఎక్కువ ఉందన్నారు. అలాగే కర్ణాటకలో లీటరు పెట్రోల్ ధర రూ.102.90పైసలు, డీజిల్ ధర రూ.88.99పైసలు ఉందని.. కర్ణాటకతో పోల్చితే ఏపీలో పెట్రోల్ మీద లీటరుకు 7 రూపాయలు, డీజిల్ మీద 9 రూపాయలు ఎక్కువగా ఉందని చెప్పారు. ఇంతే కాకుండా పక్కనున్న తెలంగాణలో లీటరు పెట్రోల్ ధర. రూ 107.46పైసలు, డీజిల్ ధర రూ. 95.70పైసలుగా ఉందని అన్నారు. అంటే తెలంగాణతో పోల్చినా ఏపీలో లీటరు మీద 3 రూపాయలు అదనంగా ఉందని చెప్పుకొచ్చారు. పన్నులు ఘనం.. అభివృద్ధి శూన్యం ఇది రాష్ట్ర పరిస్థితి అంటూ విమర్శలు గుప్పించారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై టీ-డీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారపక్షంలో మరో మాట అని ఫైర్ అయ్యారు. గత 10 ఏళ్లుగా రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్పా మరొకటి కాదన్నారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు విధించారన్నారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి.. రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ చేశారని ఆరోపించారు. బాబు మొదటి 5 ఏళ్ల పాలనలో సుమారు రూ.20వేల కోట్ల మేర అదనపు పన్నులు వసూళ్లు చేస్తే.. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ బాదుడే బాదుడు అంటూ ఎద్దేవా చేశారు. తీరా అధికారం ఇస్తే ఆయనే బాదుడుకి బ్రాండ్ అంబాసిడర్ అయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన
- సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న

కలెక్టర్ ముజమిల్లాఖాన్






**ఖమ్మం, మార్చి 25( నినాదం న్యూస్):** యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో ఖమ్మం జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు సర్టిపై చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలోనే తేమ యంత్రాలు అందుబాటులో పెట్టి, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముందుగా రైతులకు బస్తాలు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు సమయంలో మాత్రమే రైతులకు బస్తాలు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.

రైస్ మిల్లుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**ఖమ్మం, మార్చి25( నినాదం న్యూస్):** సోమవారం రోజు ప్రశాంతంగా హైదరా బాద్లో నిరసన ర్యాలీ చేస్తున్న ఆశా వర్కర్ల ను అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లో నిర్బంధించారు.పోలీసులు అరెస్టులు చేసే సందర్భంగా ఆశా వర్కర్ల కు కొంత మందికి గాయాలు అయ్యాయి.పోలీసులు అక్రమ అరెస్టులకు ఖండిస్తూ ఖమ్మం జడ్పీ సెం టర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆశా వర్కర్స్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగటానికి వెళ్ళిన ఆశా వర్కర్లను రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు చేసి హైదరాబాద్లో ఆశా వర్కర్లు అని చూడకుండా కొట్టి అరెస్టు చేయాటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రశ్నించే వారిని చూస్తె బయపడుతున్నారు. పోలీసులతొ అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన ప్రభుత్వం ఆశా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని 18000 ఫిక్స్ వేతనం అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ జిల్లా నాయకులు ఝాన్సీ రమ్య విజయ నిర్మల వెంకటరామమ్మ శశిరేఖ పద్మ విజయ పాల్గొన్నారు.

## పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న వరదబట్టు వేణు రాజ్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్) :** బిజెపి అవలంబిస్తున్న జాతీయ విద్యా విధానం,యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020, విద్యా కాషాయీకరణ తదితర అంశాలను వ్యతిరేకిస్తూ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన, పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇండియా అలయన్స్ స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ యుఐ ప్రధాన బాధ్యత తీసుకుని ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి ఆధ్వర్యంలో ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం, పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకట స్వామితో పాటు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్, రాహుల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులను అరెస్ట్ చేసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యవర్గ సభ్యులతో పాటు ఆయా రాష్ట్రాల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఆయా జిల్లాలకు చెందిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు , ఎన్ ఎస్ యు ఐ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్) :** నగరంలోని సుభాష్ నగర్‌లో గల నారాయణ పాఠశాలలో "అమ్మకు వందనం" అనే కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న సంచేతి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాధాభివందనం చేసి వారి గొప్పతనాన్ని వివరించారు. నారాయణ విద్యాసంస్థలు చదువుతో పాటు తల్లిదండ్రుల ప్రముఖ్యతను తెలిపే విధంగ ఇటువంటి కార్యక్రమలు చేస్తునందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల జీఎం గోపాల్రెడ్డి, డీజీఎం రమణారెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఏజీఎం శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమములో విజయవంతము చేసిన విద్యార్థుల తల్లిదద్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్లు నరేష్, డీన్ అరుణ్,పాఠశాలఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- డిఈవోకు ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల వినతి




**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న 15 పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అనుమతు లేకుండా నడుస్తున్ పాఠశా లలపై మండల విద్యాశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అను మతులు లేని స్కూల్లో లిస్టు డీఈఓ అందిం చడం జరిగిందన్నారు. అను మతుల్లేని విద్యాసంస్థలు వల్ల విద్యార్థులు వారి తల్లిదం డ్రులు నష్టపోతున్నారని, తక్షణమే స్పందించి వాటిపై చర్యలు తీసుకోవాలని జ్వాల కోరారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖగా అను మతులు లేని లిస్టు మొత్తం ఒకసారి పత్రిక ప్రక టన ఇస్తే బాగుం టుందని దీనివల్ల అనుమతి ఉన్న స్కూల్లో పర్మిషన్ లేని స్కూల్స్ ఏవో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన వస్తుందని ఆమె డిఇఓను కోరారు.

## నందారం ప్రశాంత్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**కొడంగల్, మార్చి 25 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ జన్మదిన వేడుకలు మంగళవారం కొడంగల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు, ఆయన అభిమానులు కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించి,పూలదండలు, శాలువా లతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, తార్యనాయక్, మోతీలాల్ నాయక్, హన్మ్యానాయక్,జగ్గప్ప, సామ్యనాయక్, పాండునాయక్, హీరసింగ్, శివరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి

- పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి
- జిల్లా గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మార్చి 25( నినాదం న్యూస్):** పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

గ్రంథాలయంలో ఉన్న ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, నూతనంగా నిర్మించిన ప్రహరీగోడను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో ఈ- లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన కంప్యూటర్లు, హెడ్ సెట్‌లను అందిస్తామని, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐడి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు. మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు. సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి. అర్జున్, లైబ్రరీయన్ లు కె. రవిబాబు, బి. బాబు రావు, క్లర్క్ విజయ్ భాస్కర్, పాఠకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఫోక్సో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి

- వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి



**ఖమ్మం మార్చి 25 ( నినాదం న్యూస్ ):** ప్రేమ పేరుతో మాయ మాటల ద్వారా మైనర్ బాలికను ప్రలోభాపర్చి , శారీరకంగా అనుభవించడమే కాకుండా నగ్నంగా ఆమె ఫోటోలు , వీడియోలు తీసి పెళ్లికి నిరాకరిస్తున్న ప్రధాన నిందితుడు, తల్లితండ్రులైన ఇతర నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, ఉపాధ్యక్షురాలు జ్యోతిలు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మైనర్ బాలికను మోసం చేసి శారీరకంగా అనుభవించి ఆపై కొట్టి తిట్టడం వేంకాకుండా బెదిరిస్తున్న అంశాలపై ఈనెల 18న పోలీస్ కమిషనర్ ,20వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. మైనర్ బాలిక ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల కేంద్రంలో నివాసి , ఆమెకు 15 సం వత్సరాల వయసు ఉండగా సదరు ప్రధాన నింది తుడు భూక్య నిఖిల్ కాగా ఈ విషయం గురించి అతని తల్లిదండ్రులు శంకర్ లాల్ ( ప్రభుత్వ ఉపాధ్యాయుడు ) సుజాతలకు చెప్పగా 2023వ సంవత్సరం ఆగస్టు నెల 20వ తేదీన పెద్దల సమక్షంలో ఎంగేజ్మెంట్ జరిపారు దీని అనంతరం తమ కొడుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ , అతడికి 50 లక్షలు కట్నం, ఒక కారు , 20 తులాల బంగారం ఇస్తామని సంబంధాలు వస్తున్నాయని, నా పెళ్ళికి నిరాకరించారు. బెదిరించారు, కొట్టారు కూడా. దీనిపై పోలీసులు ఫోక్సో అక్ట్ కింద కేసు నమోదు చేసి ,ఇప్పటి వరకు నిందితులను రిమాండ్ చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా విచారణ జరిపి , తక్షణమే ఫో క్సో కేసు నిందితులను అరెస్ట్ చేసి , రిమాండుకు తరలించాలని డిమాండ్ చేశారు. నిష్పక్ష పాతంగా , పారదర్శ కంగా కేసు విచారణ జరిపి , నిందితులను రిమాండ్ చేయాలని కోరారు. ఇప్పటికే ఈ విష యంపై ఎస్సీ ఎస్టీ , మానవ , మహిళా కమి షన్లకు ఫిర్యాదు చేశామని , త్వరితగతిన రిమాం డ్ చేయని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీ నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్



**మహేశ్వరం, మార్చి 25 ( నినాదం న్యూస్)** ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మంగళవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం పరిధిలోని ఎంబీఏ గార్డెన్ ఆవరణలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు.ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రంజాన్ పండుగ పవిత్రతకు, త్యాగానికి చిహ్నమని, అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

కేసీఆర్ ప్రభుత్వంలో షాదీముబారక్ పథకంలో సాయం అందించడంతోపాటు రాష్ట్రంలో రెసిడెన్సియల్ పాఠశాలలు ప్రారంభిస్తే వాటిని మూసివేయాలని కాంగ్రెస్ సర్కారు కుట్ర చేస్తున్నదని వివరించారు. షాదీముబారక్ లో లబ్దిదారులకు రూ.లక్షతోపాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో విదేశాల్లో చదువుతున్నరని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, మండల అధ్యక్షులు కంబాల రమేష్ మాజీ ఉపాధ్యక్షులు రామకృష్ణ అహ్మద్ జానీ జాంగిర్ అలీ నాయక్ అలీ జావిద్ ఇర్షత్ దాసు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- డిఈవోకు ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న 15 పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అనుమతులు లేని స్కూల్లో లిస్టు డీఈఓ అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు కూడా ప్రారంభం అవ్వకముందు నుంచే అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించి స్కూల్ లకు ఇబ్బందుల పాలు గురి చేస్తున్న ఈ కార్పొరేట్ ఆగడాలను అరికట్టాలని అన్నారు. అనుమతుల్లేని విద్యాసంస్థలు వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు నష్టపోతున్నారని, తక్షణమే స్పందించి వాటిపై చర్యలు తీసుకోవాలని జ్వాల కోరారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖగా అనుమతులు లేని లిస్టు మొత్తం ఒకసారి పత్రిక ప్రకటన ఇస్తే బాగుంటుందని దీనివల్ల అనుమతి ఉన్న స్కూల్లో పర్మిషన్ లేని స్కూల్స్ ఏవో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన వస్తుందని ఆమె డిఇఓను కోరారు.

## అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ఆమర్లపూడి రాము




**దమ్మపేట, మార్చి 25(నినాదం న్యూస్):** అర్హులైన అందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ మండల కేంద్రంలో అనేకమంది ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేదని, ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వారి సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ఎలక్షన్స్ ముందు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత పాలకులు గెలిచిన తర్వాత మొఖం చాటేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడితో కాకుండా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అలాగే ఇళ్ల స్థలం లేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికీ ఇల్లు నిర్మించాలన్నారు. అదేవిదంగా అర్హులైన అందరికి ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి : కార్పొరేటర్



**అల్వాల్, మార్చి 25 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నారని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఓల్డ్ ఆల్వాల్ బండ బస్తిలో పాదయాత్ర నిర్వహించారు. బస్తి వాసులతో అడిగి సమస్యలు తెలుసు కున్నారు. కాలనీ వాసులు స్ట్రీట్ లైట్స్. రోడ్ల గురించి కార్పొరేటర్ కాలనీ వసులు వివరించారు. అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ మేనేజర్ చారి, శేఖర్, బి ఆర్ ఎస నాయకులు శరణ్ గిరి, అరుణ్, సాజిత్, పాల్గొన్నారు.

# రాముడు నడయాడిన భద్రాద్రికి కొత్తశోభ

- టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం
- సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు

**దమ్మపేట, మార్చి 25,(నినాదం న్యూస్):** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

**అడిగిందే తడవుగా ....**

ఆదివారం రోజున ఆలయ ఈఓ మరియు పండితులు ముఖ్య మంత్రిని కలిసి భద్రాచల సీతారామ చంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...**

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూసేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...**

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది.

## ఆశా వర్కర్ల నిరసన



.చింతపల్లి, మార్చి 25 (నినాదం న్యూస్): హైదరాబాదు నగరంలో ఆశా వర్కర్లపై దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు పుష్పలత, ఆశాలు విమల, శోభ, పద్మ ,వెంకటమ్మ , కళమ్మ, లావణ్య, సుజాత, పుష్పలత, విజయ, నాగమణి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు



.చింతపల్లి, మార్చి 25(నినాదం న్యూస్): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు, మత సామరస్యానికి ప్రతీకలని ఎస్ఐ భీమనమోని యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని మదర్సాలో మంగళవారంఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసమంతా ఎంతో భక్తిశ్రద్ధలతో కఠినంగా ఉపవాస దీక్షలు పాటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ ,ముచ్చర్ల యాదగిరి, కుర్మపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ ఎస్ కె సలీం, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. జహంగీర్, రియాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముషావర్, గోవిందు రవి కుమార్, రాధాకిషన్, యాసిన్ బాబా, చెట్లపల్లి హరిప్రసాద్, ఇబ్రహీం సాబ్, గౌస్ సాబ్, మదర్స కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



చౌటుప్పల్,మార్చి25(నినాదం న్యూస్): దివీస్ పరిశ్రమ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు. మండలం లోని అంకిరెడ్డిగూడెంకు చెంది న గోరిపర్తి నాగేశ్వర రావు (52) దివిస్ కంపెనీ పక్కన ఉన్న కెవిఆర్ హోటల్ లో పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం ఎప్పటిలాగే హోటల్‌కు వెళ్లి తన పనిని పూర్తి చేసుకుని ఉదయం 11గంటలకు దివిస్ కంపెనీ ఎదురుగా ఉన్న తన ఇంటికి తిరిగి వస్తు రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెలుతున్న కారు అతి వేగంగా ఢీకొట్టింది. ఈసంఘటనలో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు గోరిపర్తి కృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## గోపాల్ పేట మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్): వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయ ఆవరణలో జర్నలిస్టులు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుగా ఎండి. నిరంజన్, అధ్యక్షుడిగా బి.ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎం.కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.శ్రీనివాస్ నాయుడు, సహాయ కార్యదర్శిగా ఎం.అనిల్ కుమార్, కోశాధికారిగా ఎ.అంజయ్య, కమిటీ సభ్యులుగా ఎన్.బలరాం, జె. రాధాకృష్ణారెడ్డి, ఎస్.వంశీ, వి.ప్రేమ్ కుమార్, ఎస్.శ్రావణ్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా చిదురాల వెంకటేష్



ఎల్కాతుర్తి, నినాదం న్యూస్ : మండలంలోని గోపాలపురం గ్రామ పద్మశాలి నేత చిదురాల వెంకటేష్ ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు విర మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. తక్షణమే ఈ నియామకం అమలులోకి వస్తుందనీ గత కొన్ని సంవత్సరాలు గా పద్మశాలి సమాజ సేవలో చిదిరాల వెంకటేష్ సేవ చేశారని, అతని సేవాకు తగ్గ ఫలితం దక్కిందని ఈ సంధర్భంగా అన్నారు. ఈ పదవి తో మరింత భాధ్యత పెరిగిందనీ అన్నారు. వెంకటేష్ మాట్లాడుతూ, పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం, పెద్దల ఆశీస్సులతో ముందుకు వెళ్ళి అభ్యుదయానికి కృషి చేస్తాని ఈ సంధర్భంగా అన్నారు.

## రైతుల రబీ పంటలను కాపాడాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు



వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్) వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతుల రబీ పంటలు రక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బోర్ల కింద రైతులు రబీలో వరి సాగు చేశారన్నారు. కొందరు ప్రాజెక్టుల కాలువలపై మోటార్లు వేసుకొని వరి సాగు చేశారన్నారు. ప్రస్తుతం కొన్ని వరిచేలు కోతకు రాగా మరికొన్ని వరిచేలు కొనవడ్లు పట్టాయని, మరికొన్ని పాలు పోసే దశలో ఉన్నాయన్నారు. 25 రోజులు సక్రమంగా కరెంటు సరఫరా చేస్తే రైతుల పంటలు చేతికి వస్తాయన్నారు. జిల్లాలో పలుచోట్లలో వోల్టేజ్ కారణంగా బోర్ల నీరు పంటలకు అందటం లేదని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెంలో నీరు పారక పంటను పశువులకు వదిలేసారన్నారు. నాచహళ్లి సబ్ స్టేషన్ పరిధిలోని మూడు గ్రామాలలో లో వోల్టేజ్ కారణంగా పంటలకు నిరంతరం కరెంటు లేదని మంగళవారం రైతులు సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారన్నారు. జిల్లాలో పలుచోట్ల లోఓల్టేజ్ సమస్య వల్ల పంటలకు నీరు అందటం లేదని చెబుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందించి పంటలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యుత్తు యంత్రాంగాన్ని కదిలించాలన్నారు. ప్రభుత్వం తాత్సారం చేస్తే మరికొన్నిచోట్ల పంటలు ఎండిపోయి ఆందోళన బాట పట్టే పరిస్థితి ఉందన్నారు. పంటలు ఎండితే తప్పని పరిస్థితుల్లో రైతుల పక్షాన రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. అంతేగాక ఇటీవల వడగండ్ల వానకు వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వారిని ఆదుకోవాలని అన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెంలో 100 ఎకరాల్లో వడగండ్ల వానకు పంట దెబ్బతిన్నదని, కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లిలో 170 ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని, రైతులు స్వయంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారన్నారు. నష్టపోయిన రైతాంగానికి తక్షణం సహాయం అందించాలన్నారు. వనపర్తి పట్టణంలో ఇండ్లకు కరెంటు కోతలు పెరిగి ప్రజలు వేసవిలో ఇబ్బందులు పడుతున్నారని, కోతలు లేని కరెంటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, జనిగె రమేష్, మోష, గోపాలకృష్ణ, ఎర్రకురుమన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దసలి పట్టుగూళ్ల నిల్వ భవనం ప్రారంభం

### -కలెక్టర్ కుమార్ దీపక్






.చెన్నూరు, మార్చి 25 (నినాదం న్యూస్): రైతుల ప్రయోజనం కొరకు ఉద్యానవన పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రాంచీలోని సి.ఎస్.బి.-సి.టి.ఆర్.టి.ఐ. సహకారంతో టాసర్ రేషం కృషి మేళా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని దసలి పట్టుగూళ్ళ నిల్వ భవనం (గిడ్డంగి)ని ప్రారంభించిన అనంతరం మోడల్ కొకూన్ మార్కెట్ కాంప్లెక్స్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జార?ండ్లోని రాంచీలో గల సి.టి.ఆర్. టి.ఐ. సంచాలకులు డా? ఎన్.బాలాజీ చౌదరి, చత్తీస్గర్లోని బిలాస్పూర్లో గల బి.టి.ఎస్.ఎస్.ఓ. సందాలకులు డా టి. సెల్వకుమార్, జిల్లా ఉద్యానవన పట్టు శాఖ సంయుక్త సంచాలకులు ఎం. లత, వరంగల్ జిల్లా సంయుక్త సంచాలకులు జి. అనసూయలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కొరకు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డి.ఎం.ఎఫ్.టి. నిధుల క్రింద పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో దసలి పట్టుగూళ్ళ నిల్వ భవనం (గిద్దంగి)ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతు శ్రేయస్సులో భాగంగా టాసర్ రేషం కృషి మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. టానర్ పట్టు సాధన చేసే రైతులను ప్రోత్సహిస్తూ పట్టు నూలు తయారీ, ఫ్యాబిక్ తయారీ అభివృద్ధి చేయాలని, తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను సృష్టించవచ్చని తెలిపారు. ప్రభుత్వం నుండి సాధ్యమైన అన్ని సహాయాలను అందించడం జరుగుతుందని తెలిపారు. టాసర్ హెూస్ట్ ప్లాంట్ కొరకు పోడు భూములు, అటవీ భూములను ఉపయోగించుకోవాలని తెలిపారు, సెరికల్చర్, అటవీ శాఖల మధ్య ఉన్న భూసంబంధిత సమస్యల పరిష్కారం, టాసర్, వెదురు సాగు అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కార్యకలాపాలను సమర్ధవంతంగా చేపట్టేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేశంలో టాసర్ ముడి పట్టు ఉత్పత్తిలో గత దశాబ్ద కాలంగా సైంటిస్ట్-డి ఎం.వి.కె. భగవానులు నేతృత్వంలోని బి.ఎస్.ఎం.టి.సి. -చెన్నూర్ అత్యుత్తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. దేశంలోని అన్ని టానర్ సెరికల్చర్ ప్రాక్టీస్ చేసే రాష్ట్రాలలో ఈ విత్తనానికి మంచి డిమాండ్ ఉందని, ఛత్తీస్గర్లోని బిలాస్పూర్లోని అస్తిత్వ మహిళా సమితి సహకారంతో స్వయం సహాయక సంఘాల ద్వారా కార్యకలాపాలను ప్రారంభించాలని తెలిపారు. టాపర్ సిల్క్ రీల్డింగ్ యంత్రాలతో పాటు ప్రత్యక్షంగా యంత్ర పనితీరును ప్రదర్శించారు. రాంచీలోని సి.టి.ఆర్.టి.ఐ., సి.ఎస్.బి. సంచాలకులు చెన్నూర్ ప్రాంతంలో ఉత్పత్తి అవుతున్న అత్యుత్తమ నాణ్యత గల టాసర్ పట్టు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కోకన్ ఉత్పత్తి, టాసర్ గుడ్డు ఉత్పత్తిలో ఉత్తమ రైతులతో పాటు అధికారులు, త్వరలో పదవీ విరమణ పొందనున్న సెంట్రల్ సిల్క్ బోర్డ్-చెన్నూర్ ఎం.వి.కె.భగవానులు ను సత్కరించి, దృవపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. సెరికల్చర్ ఎ.డి. రాథోడ్ పార్వతి, ములుగు ఆర్.ఎస్.ఆర్.ఎస్. డా జి. రాఘవేంద్ర పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

- 52 శాతం నుండి 42 శాతానికి తగ్గిన రిజర్వేషన్?
- స్థానిక ఎన్నికలలో బీఎస్పీ పార్టీ సత్తా చాటుతుంది
- బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్



.డోర్నకల్ /మరిపెడ మార్చ్ 25(నినాదం న్యూస్): రాబోయే స్థానిక ఎన్నికలలో బీసీలను అన్యాయం చేయడానికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాలు పన్నుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు... మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ పార్వతి రమేష్ నాయక్ కార్యాలయంలో బీఎస్పీ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు భాషి పంగు మహేందర్ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ముఖ్యఅతిథిగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ.... 56 శాతం ఉన్న బీసీ కులాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మేని పెస్టోలో ఉచిత వాగ్దానాలు ఇస్తూ సాక్షత్తు పార్లమెంటు, అసెంబ్లీలో ఇచ్చిన హామీలను మర్చిపోయి మాటలు దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల గొంతులను తడి గుడ్డతో కోస్తున్న మనువాద కాంగ్రెస్,భారతీయ జనతా పార్టీలని ధ్వజమెత్తారు.. కాంగ్రెస్,బిజెపి పార్టీలలో ఇంకా అమాయక చక్రవర్తులు లాగా ఉంటున్న బీసీ, ఎస్సీ,ఎస్టీ,మత మైనార్టీల అగ్ర కులాల నాయకులు తమ పిల్లల భవిష్యత్తుని నిర్లక్షిణంగా నాశనం చేసుకుంటు న్నారన్నారు.ఇకనైనా పార్టీలు మారి బీసీ పక్షాన పోరాడుతున్న బహుజన్ సమాజ్ పార్టీ లో చేరి అందరూ ఏకమై నడిపించాలన్నారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో 13500 గ్రామపంచాయతీ సర్పంచ్ /వార్డ్ మెంబర్ స్థానాలను కైవాసం చేసుకొని బహుజన కులాల ఐక్యత చాటుతామన్నారు.. బెహన్జి కుమారి మాయావతిని ప్రధానమంత్రిగా చేసి తిరిగి భారత రాజ్యాంగాన్ని పునరుద్ధరణ చేస్తామని 150 కోట్ల భారత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్,జిల్లా ఇన్చార్జులు అభి నాయక్ తేజావత్,ఎల్ విజయ్ కాంత్,జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, మానుకోట అసెంబ్లీ ఇంచార్జ్ గుగులోత్ నరేష్ నాయక్,డోర్నకల్ అసెంబ్లీ మహిళా కన్వీనర్ జినక సువార్త,డోర్నకల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్,మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి,డోర్నకల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, మరిపెడ మండల కార్యదర్శి గుగులోత్ మోహన్ నాయక్,బీఎస్పీ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొంతి అవ్యక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు



.నర్సంపేట, మార్చి 25(నినాదం): నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు అవ్యక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నర్సంపేట పట్టణంలోమహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవియుక్త రెడ్డి జన్మదిన వేడుక నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగామహిళా కాంగ్రెస్ నాయకురాలు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలనుమహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు చిలువేరు రజిని భారతి రమేష్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మహిళా నాయకురాల్లు నర్సంపేట పట్టణ అధ్యక్షురాలు నూనె పద్మ అధ్యక్షతన ఆడెపు రమాదేవి తక్కలపల్లి ఉమా,కాజావి, ధోని కీర్తన,కోమటి సరోజన, వేల్పుల శ్రీలత, బాణాల ప్రసన్న దేశి లక్ష్మి గద్ద జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లి మండలంలో...**

.నల్లబెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో దొంతి అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. కేకు కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాలోతు రమేష్, వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, చార్ల శివారెడ్డి, పురుషోత్తం సురేష్, బావుసింగ్, జెట్టి రామ్మూర్తి, శ్రీ పతి సుమన్ గౌడ్, జంగిలి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**.చెన్నా రావుపేటలో...**

చెన్నారావుపేట మండల కేంద్రం లో దొంతి అవియుక్ట్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కోసి, స్వీట్లు పంచడం జరిగింది.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



.కోదాడ,మార్చి 25 (నినాదం న్యూస్):గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగానే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండల అభివృద్ధిలో భాగంగా బొజ్జగూడెంతండా గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ.5 లక్షల నిధులతో వారు నాయకులతో కలిసి సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభివృద్ధికి ఎక్కడా రాజీ పడడం లేదని,అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పద్మావతి రెడ్డి నాయకత్వంలో అనంతగిరి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,సీనియర్ నాయకులు దేగా కొండయ్య,మాజీ వైస్ ఎంపీపీ రామా, బొజ్జ గూడెంతండా గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ సైదులు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు,సూక్య నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజీవ్,గ్రామ సీనియర్ నాయకులు బలరాం, కాంతారావు, వెంకటేశ్వర్లు, రెడ్యానాయక్, రఘు, శంకర్, రాజేష్,బాలాజీ,మత్రు,గ్రామ కార్యదర్శి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




.చింతపల్లి, మార్చి 25 (నినాదం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ప్రజా సమస్యల సాధన కోసం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుచేసుకొంటున్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని వింజమూరు, కుర్మపల్లి,గ్రామాల్లో తీవ్రమైన మంచినీటి సమస్య ఏర్పడిందని చెప్పారు. వివిధ గ్రామాలలో ఉపాధి పనులు జరుగుతున్న పనిచోట కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ముఖ్యంగా పని చేసి ఆరు వారాలు దాటినా వేతనాలు ఇవ్వకపోవడం మూలంగా కార్మికుల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు . ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఏర్పడిన సమస్యలపై తాసిల్దార్ రమాకాంత్ శర్మకు మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్,మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలె యాదయ్య, ఆరకంటి పెద్దయ్య, కదారి బాలయ్య,వెంకటయ్య, కృష్ణయ్య, ఆరెకంటి శీను, అయిత పాక యాదయ్య, ఏర్పుల మైసయ్య తదితరులు పాల్గొన్నారు

## యంత్ర పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం



.మహాముత్తారం, మార్చి 25, (నినాదం న్యూస్): వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలకై ఈ ఆర్థిక సంవత్సరం మహిళ రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి.అనూష తెలిపారు. ఈ పథకం క్రింద జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి బ్యాటరీ స్ప్రేయర్స్ -5, పవర్ స్ప్రేయర్స్-4, రోటవేటర్స్-2, కల్టివేటర్స్-2, పవర్ టిల్లర్-1 కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి ఆసక్తి కలిగిన ఎస్సీ, ఎస్టి, జనరల్ మహిళా రైతులు దరఖాస్తుతో పాటుగా, కొత్తగా జారీచేసిన పట్టాదార్ పాస్ పుస్తకం కాపీ, ఆధార్ కార్డు కాపీ కుల ధ్రువీకరణ పత్రం, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకై రిజిస్ట్రేషన్ పేపర్స్ తో ఫోటో అతికించిన దరఖాస్తును మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు.

## నవోదయకు ఎంపికైన గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థి



.మహాదేవపూర్, మార్చి 25 (నినాదం న్యూస్): నవోదయ పాఠశాలల్లో 2025 - 26విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి నిర్వహిం చిన పరీక్షల ఫలితాల్లో మహాదే వపూర్ మండల కేంద్రానికి చెందిన కొక్కు సనిత్ కుమార్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు. మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ కాన్సెప్ట్ పాఠశాలలో చదువుతున్న సనిత్ కుమార్ ఇటీవల జరిగిన నవోదయ పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల ఫలితాలు మంగళ వారం ప్రకటించగా సనిత్ కుమార్ ఎంపికయ్యారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థి సనిత్ కుమార్‌ను పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీని వాసరెడ్డి, ప్రిన్సిపాల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.


## మహిళా రైతులకు శుభవార్త

### -మండల వ్యవసాయాధికారి, శ్రావణకుమారి



.చింతపల్లి ,మార్చి 25 (నినాదం న్యూస్) : ప్రభుత్వము మహిళా రైతులకు శుభవార్త అందించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి తెలిపారు. మండల కేంద్రంలో మంగళ వారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పై వ్యవసాయ యాంత్రికరణ ఉప మిషన్ పథకం కింద యాభై శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. మండలానికి 20 యూనిట్లను కేటాయించినట్లు ఆమె అన్నారు. మండల పరిధిలో రాయితీపై కేటాయించిన వివిధ వ్యవసాయ యంత్రాలలో భాగంగా 6 బ్యాటరీ స్ప్రేయర్లు,6 తైవాన్స్,6 ప్రేయర్లు, 3 రోటవేటర్లు ను కేటాయించినట్లు ఆమె చెప్పారు. వాటితోపాటు ట్రాక్టర్ కు సంబంధించిన పనిముట్లు కల్టివేటర్, ఎం బి. ప్లవు, గేజ్ వీల్, సీడ్ డ్రిల్ లు ఉన్నాయని ఆమె అన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధ్రువపత్రాలకు గాను పట్టాదారు భూమి పాస్ పుస్తకం జిరాక్స్, పట్టాదార్ ఆధార్ జిరాక్స్,అప్లికేషన్ ఫారం, ట్రాక్టర్ కు సంబంధించిన ఆర్సి పుస్తకం,(ట్రాక్టర్ సంబంధిత పనిముట్లు మాత్రమే) ,దరఖాస్తు దారుల యొక్క 3 ఫోటోల ను దరఖాస్తు ఫామ్ కు జత చేసి మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతు వేదికల వద్ద ఏ ఈ ఓ. లకు అందజేయాలని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళా రైతులు సద్విని యోగం చేసుకో వాలని కోరారు.

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పిలుమర్రి



.మహాముత్తారం, మార్చి 25, (నినాదం న్యూస్):భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా మహా ముత్తారం మండలం యామన్ పల్లికి చెందిన పిలుమర్రి సంపత్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే




**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 25 (నినాదం న్యూస్):** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల అమీన్ పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు అయిందని ఆయన తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీతో పాటుతో పాటు రామచంద్రాపురం పరిధిలోని డివిజన్లు, మున్సిపాలిటీలు నూతన పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కోసం..మంగళవారం ఉదయం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల పాత గ్రామపంచాయతీ భవనాన్ని వివిధ శాఖల అధికారులు తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. శాఖ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ జీ ఎంపీపీ దేవానందం, మాజీజడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎక్సైజ్ సిఐ పరమేశ్వర్ గౌడ్, సత్యనారాయణ, ఏఈ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వేడినీటి బకెట్లో పడి బాలుడు మృతి



**జవహర్‌నగర్, మార్చి 25 (నినాదం న్యూస్):** జవహర్ నగర్‌లో విషాదం చోటుచేసుకుంది ఆడుకుంటున్న బాలుడు వేడి నీటి బకెట్లో పడడంతో చాతికి గాయాలపాలై చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్‌ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ మార్కెట్ లైన్‌లో కాటినరసింహ భార్య సుమలత ఇద్దరు కుమారులతో కలిసి నివాసముంటున్నారు. నరసింహ స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల పిల్లలను చూడడానికి సుమలత తల్లి పుల్లమ్మ నరసింహ ఇంటికి వచ్చింది. ఈనెల 23న సమీపంలో ఉన్న నరసింహ సోదరుడు సాయి ఇంటికి పుల్లమ్మ మనవడు కాటి బన్నీ (4)ను తీసుకొని వెళ్ళింది. స్నానానికి వాటర్ హీటర్ పెట్టిన సాయి కుటుంబ సభ్యులు హీటర్ ను తీసి బకెట్ ను అక్కడే ఉంచారు. కుటుంబ సభ్యులు మాటామంతిలో పడ్డారు. ఈ క్రమంలో బన్నీ వెనకనుంచి ఆడుకుంటూ వేడి నీటి బకెట్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు బన్నీని బయటికి తీసి చూడగా చాతి భాగం కాలిపోయింది. వెంటనే స్థానికంగా ఉన్న ప్రైవేట్ హాస్పిటలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 25న మంగళవారం ఉదయం మరణించాడు. అల్లారుముద్దుగా ఆడుకుంటూ ఇంట్లో సందడిగా ఉండే చిన్న కుమారుడు బన్నీ మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బంగారు మైసమ్మతల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మెట్టుకాన్ గూడ రాజీవ్ గాంధీ నగర్ లో బంగారు మైసమ్మతల్లి బోనాల వేడుకల సందర్భంగా బిజెపి నాయకులు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, యాది రెడ్డి, పరుష శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, మంజునాథ్, గణేష్, సుందరాజు, జగన్, మురుగేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి25(నినాదం న్యూస్):** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హరీష్ బాబు ప్రమాదవశాత్తూ చనిపోయిన అంబర్ పేట ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ కానిస్టేబుల్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకు కమిషనర్ ఎల్ బి నగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయం నందు భద్రత చెక్కులు అందజేయడం జరిగింది. కానిస్టేబుల్ హరీష్ బాబు భార్య ప్రియాంకకు 3 లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై, ఇద్దరు మైనర్ పిల్లలకు చెరి రెండు లక్షలు, బాలకృష్ణ తండ్రి సత్తయ్యకు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై, తల్లి జయమ్మకు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై రూపాయల చెక్ లను భద్రత నుండి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపి వారి యోగ క్షేమములు తెలుసుకొని వారికి రావాల్సిన పెన్షన్ తొందరగా వచ్చే విదంగా తగు చర్యలు తీసుకోవాలని మినిస్టిరియల్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచకొండ అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివకుమార్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రారెడ్డి పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**మహేశ్వరం, మార్చి 25 (నినాదం న్యూస్):** అన్నివర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ అన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గం లో వివిధ మండలాల్లోని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక ఆర్డిఓ తో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు వెంకట్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు, తహసిల్దార్, అధికారులు నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పల్లె దావఖాన మందుల రికార్డులపై కలెక్టర్ అసంతృప్తి

- కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు పల్లె హాస్పిటల్‌ను తనిఖీచేసిన కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి25(నినాదం న్యూస్):** పల్లె దవాఖానాలలో ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా పల్లె దవఖానాలో అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. మంగళవారం కూకట్ పల్లి మండలంలోని హౌజింగ్ బోర్డు 4వ ఫేజ్ లో గల పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు వైద్య సేవలందించేందుకు మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఉండాలని, పల్లెదవఖానాలో వెంటనే మెడికల్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. పల్లె దవాఖానాను పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఒపి పేషంట్ల సంఖ్యను పెంచేలా అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దవాఖానాలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని ఈ సందర్భంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్లె దవఖానాలలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రోజుకు ఎంత మంది రక్తపరీక్షలకు నమూనాలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. మందుల గదిని పరిశీలించి మందుల నమోదు రిజిష్టర్లను, పేషంట్లకు మందులు అందించిన రిజిష్టర్లను తనిఖీ చేసి గత నాలుగు నెలలుగా పేషంట్లకు మందులు ఇచ్చిన రికార్డుల నమోదు సరిగా లేదని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం కలెక్టర్ కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ బస్తీ దవాఖానా ను తనిఖీ చేసి, అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు అందించే సేవలను మెరుగు పరిచి మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారుఆసుపత్రిని తనిఖీ చేస్తూ ల్యాబ్ రిజిస్టర్లను, రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక విభాగానికి సంబంధించిన వ్యాధితో వచ్చే పేషెంట్లకు ఏవిధంగా ట్రీట్మెంట్ ఇస్తున్నారని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఏవిధంగా టెలిమెడిసిన్ అందిస్తున్నారని కంప్యూటర్లో పరిశీలించారు.

ప్రతిరోజు ఒపి పేషంట్ల నమోదును, వారికి అందించే వైద్య సేవల వివరాలను ట్యాబ్‌లో పరిశీలించి, ప్రతిరోజు తనకు నివేదికలు పంపాలని కలెక్టరు డిఎంఅండ్ హెచ్‌ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, కూకట్ పల్లి తహసీల్దారు స్వామి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశలపై ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ నిరసన



**మహేశ్వరం, మార్చి 25 (నినాదం న్యూస్):** ఆశాలు హక్కులు అడిగితే అర్ధరాత్రి అరెస్టులా ప్రజాపాలనంటే నిర్బంధాలు, అరెస్టులు, లాఠీచార్జీలు, మహిళలని చూడకుండా బూట్లతో తనడం అసభ్యకరంగా ప్రవర్తించడం, అవమానాలా నియంతృత్వంగా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్ ఆశవర్కర్ యూనియన్ మండల కార్యదర్శి హరిత ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మంగళవారం ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో లింగాల మండల కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆశాలపై వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆశా వర్కర్ల హక్కుల కోసం నిన్న హైదరాబాద్ వెళ్లిన మహిళలని చూడకుండా అక్రమంగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్లో నిర్బంధించి, అర్ధరాత్రి అరెస్టులు చేసిన, వీటన్నింటిని సేదించుకుంటూ హైదరాబాద్ వెళ్ళిన ఆశాలపై కాళ్లు, బూట్లతో తన్ని, సొమ్మసిల్లి పడిపోయిన విడవకుండా అత్యంత కర్కశంగా వ్యవహరించింది. ప్రజాస్వామ్యంలో అందరికీ అడిగే హక్కు ఉంది. ప్రజాస్వామ్యం అంటే, ప్రజా పరిపాలనఇదేనా అని ఆయన ప్రశ్నించారు. హక్కులు అడుగుతే అర్ధరాత్రి అరెస్టులు, నిర్బంధాలు, లాఠీచార్జిలా ఇలాంటి ప్రభుత్వాలను కార్మిక వర్గం ఇంటికి పంపిన చరిత్రలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ఆశావర్కర్ల హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లు జయలక్ష్మి ఇందిరమ్మ లక్ష్మి వెంకటమ్మ భాగ్యమ్మ ఆశా వర్కర్ల పాల్గొన్నారు.

## టీవీఆర్ మోడల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. గ్రేట్యూయేషన్ వేడుకలు విద్యార్థుల ప్రత్యేక వేషధారణలో స్వాగతంతో ప్రారంభించి చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు, యూకేజి పూర్తిచేసుకుని ప్రైమరీ సెక్షన్ 1వ తరగతిలోకి అడుగుతున్న శుభ సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తారు. ప్రమోట్ చేసిన పత్రాలను సర్టిఫికెట్లను అందజేస్తారు. పాఠశాలకు వచ్చిన చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పి వాటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం తమ పాఠశాల ప్రత్యేకతగా వంశీకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ( పి బి ఎల్ ) సబ్జెక్ట్ బేసిడ్ లేర్న్ విధానంతో విద్యార్థుల నిష్ణాతులుగా తీర్చిదిద్ది చిన్నారులని ఒకటో తరగతికి ప్రమోట్ అయ్యేలా నూతన విద్యా విధానంతో మదర్ టీచర్స్ ద్వారా విద్యాబోధన అందించడం టి వి ఆర్ విద్యాసంస్థల ప్రత్యేక శిక్షణతోనే సాధ్యమన్నారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు హాజరైన చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలు చెప్పే ఉపన్యాసాలు, (స్పీచెస్) పాట పాడిన విధానం, చక్కటి నృత్యాలను చూసి ఆనందంతో పొంగిపోయారు.

పాఠశాల విద్యా విధానం తృప్తినిచ్చాయని టీచర్స్ తీసుకుంటున్న శ్రద్ధ, తల్లిదండ్రులను మరిచే విధంగా ఆప్యాయంగా విద్యను బోధిస్తున్న ఉపాధ్యా యులను, యాజమాన్యాన్ని చిన్నారుల తల్లిదండ్రులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఎల్ కే జి పట్టభద్రులు, యూకేజీ విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపల్ ఎమ్ జయరాజ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### మాడ్గుల పీహెచ్‌సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా..

# మార్పుపై హర్షణీయం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**మహేశ్వరం, మార్చి 25 (నినాదం న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండల కేంద్రంలో ప్రస్తుతమున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ గా స్థాయి పెంచుతూ ఇటీవలే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఈ సిహెచ్ సి భవన నిర్మాణానికి , యంత్ర సామాగ్రి కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం రూ. 12కోట్ల 70 లక్షల నిధులు మంజూరుచేయడం హర్షనీయమన్నారు. ఈ మేరకు మాడ్గుల పిహెచ్ సి ని 30 పడకల సిహెచ్‌సిగా స్థాయిపెంపుకు కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు, నిధులు మంజూరుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు మాడ్గుల మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కు హైద్రాబాద్ ఆయన స్వగృహంలో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**అల్వాల్, మార్చి 25 (నినాదం న్యూస్)** 139 డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సర్వ సభ్య సమావేశం ఆనంద్ బాగ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సవరించిన నూతన ఓటర్ లిస్ట్ ప్రకారం బూతు వారీగా ఓటర్ల ను గుర్తించే పని చేపట్టాలని పార్టీ సీనియర్ నాయకులు శ్రీ లక్ష్మీ కాంత్ రెడ్డి కోరారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారి సహకారంతో డివిజన్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలవుతున్నాయని ,పార్టీ కార్యకర్తలకి తను ఏ సమయంలో అయినా అందుబాటులో ఉంటానని, ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు .పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకి తగిన గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాకు అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అండగా ఉండాలని కోరారు. సీనియర్ నాయకులు బికే శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి గౌరవ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని డివిజన్ కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు. ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ,యాదగిరి , డివిజన్ అధ్యక్షులు ఉమేష్ సింగ్, సీనియర్ నాయ కులు సత్యమూర్తి ,మాజీ కౌన్సిలర్ వెంకటేష్, బ్రహ్మయ్య. రాము, రామకృష్ణ, నయీమ్, ములుగు శ్రీనివాస్, అరుణ్, రోజా, పద్మ, లక్ష్మీ కవిత, మోయిన్, వాజిద్, పసియుద్దీన్, లఖాన్, పోషాలు, సోమయ్య, వజీద్, బుచ్చి బాబు, హరికిషన్, బాబు సత్యనారాయణ సంపత్, నవీన్, కిషోర్ పాల్గొన్నారు

### ప్రభుత్వ సంక్షేమ ఫలాలు..

## ప్రజలకు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన నియోజకవర్గ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటుతో తీరనున్న బాటసారుల దాహార్తి

- కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పటుచేసిన చలివేంద్రాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుతో రహదారుల వెంబడి వెళ్లే వాహనదారులు పాదచారుల దాహార్తి తీర్చుటకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు వచ్చి అవసరమైన ప్రతి చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని కొలను హనుమంత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ,రంగయ్య ,కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 25 (నినాదం న్యూస్):** పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం బాల మణి శ్రీశైలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటా సుధా మాట్లాడుతూ... మహిళల సాధికారితకు విద్య, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని, ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.సంచారిణి అయిన సునీతా విలియమ్స్ ప్రపంచంలో మహిళల కీర్తిని చాటిన మహానుభావురాలని, తను అందించిన ప్రేరణతో మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి నడుంకట్టాలని అన్నారు.సంప్రదాయ పరంగా చీర, గాజులు, బొట్టు మహిళల గొప్పతనానికి ప్రతీకలని, ఇవి ఆత్మగౌరవాన్ని పెంచే అంశాలని వివరించారు.

## ఈదురుగాలులకు కూలిన ఇల్లు



**కొడంగల్, మార్చి 25 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలో బలమైన గాలులు, ఉరుములు మెరుపుల మధ్య ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో చాలా చోట్ల అనేక నష్టాలు దాపురించాయి.కొడంగల్ పట్టణంలోని తాండూరు రోడ్డు కు హస్మాత్ ఖాన్ గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకుని, నివాసం ఉంటున్న రేకులు ఇల్లు గాలి భీభత్సానికి తట్టుకోలేక కూలిపోయింది. దీంతో హస్మాత్ ఖాన్ కుటుంబం గూడుచెదిరిన పక్షిలా అయ్యింది. ఉండడానికి ఇల్లు లేదని, తాను తయారు చేసుకున్న రేకుల ఇల్లు కూలిపోయిందనీ ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వం స్పందించి, తనకు సాయం చేసి ఆదుకోవాలని, ప్రభుత్వం ఇల్లు మంజూరు చయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ఏసీపీకి ఫిర్యాదు

- మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దేశ ప్రజలకు సేవ చేసేది ఏమీ లేక చిల్లర మల్లర మాటలతోనే కాలయాపనచేసి పదవీకాలం వెళ్ళదీసేటట్టు ఉన్నాడని మాజీ కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని కరీంనగర్ పట్టణ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఏసీపీకి బండి సంజయ్ కుమార్ పైన బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొన్నాళ్లు మతం పేరు మీద రాజకీయం చేశాడని, ప్రస్తుతం ఒక అడుగు ముందుకేసి తెలంగాణ ప్రథాత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నిలిపిన కెసిఆర్ ను దొంగ నోట్లు ముద్రించాడని చేసిన ఆరోపణను ఖండిస్తూ.. బండి సంజయ్ కుమార్ పైన పైన పట్టణ ఏసిపి కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బండి సంజయ్ కుమార్, ఇలాంటి చిల్లర మల్లర మాటలతో కరీంనగర్ ప్రతిష్టను దిగజారుస్తున్నారని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి ఇలాంటి వాక్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే కరీంనగర్ ప్రజలు మిమ్మల్ని తిరస్కరిస్తారని, కార్పొరేటర్ గా కూడా గెలవకుండా చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్ తో పాటు, బీ ఆర్ ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్ , నగర బిఆర్ఎస్వి అధ్యక్షులు బొంకూరి మోహన్, నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, ఆరే రవి గౌడ్, వోడ్నాల రాజు , ఆఫ్రోజ్, సందీప్ వర్మ , కిరణ్ గౌడ్, అజయ్, సోహెల్, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ టీయూసీఎఫ్ జిల్లా నూతన అధ్యక్షుడిగా అంబాల శ్రీనివాస్

- కార్మికుల సమస్యల పట్ల నా వంతు కృషి చేస్తా
- నూతన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా ఐఎన్టీయూసీ ఎఫ్ అధ్యక్షుడిగా అంబాల శ్రీనివాస్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మురారి బుద్ధరం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట ( ఐ ఎన్ టి యు సి ఎఫ్, )అధ్యక్షులు మురారి బుద్దరం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిర్లపెల్లి రాజు, హైదరా బాద్ కార్మిక సంఘం భవనంలో, కార్మిక సమావేశంలో కరీంనగర్ జిల్లా (ఐ ఎన్ టి యు సి,) అధ్యక్షులు గా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మం డలం, బేతీగల్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా నియ మించడం జరిగింది. ఈ సందర్భంగా.. అంబాల శ్రీనివాస్ మాట్లాడు తూ.. నా నియామకానికి కృషి చేసిన కార్మిక సంఘం నాయకులకు మరియు వివిధ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం ద్వారా అసంగటిత కార్మికులు సంగటిత కార్మికుల సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని, వారు అన్నారు.

## ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన యూనియన్ అధ్యక్షురాలు..



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్) :** ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ మండల అధ్యక్షురాలు తాడూరి లత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల యూనియన్ హైదరాబాదులో శాంతియుత ధర్నాకు పిలుపునివ్వగా ఆశ వర్కర్లను సోమవారంఅక్రమ అరెస్టు చేశారు. నిరసనగా మంగళ వారం కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. సిఐటియూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు మానవహారంగా ఏర్పడి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు తాడూరి లత మాట్లాడుతూ.. ఆశ వర్కర్ల శాంతియుతంగా ధర్నా చేస్తుంటే అక్రమ అరెస్టులతో అడ్డుకున్నారని ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కనీస వేతనం 18 వేల రూపాయలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశ వర్కర్లకు ఉద్యోగం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శంకర్, ఆశ వర్కర్ల సంఘం ఉపాధ్యక్షురాలు కాళేశ్వరపు పుష్పలత, జంగా రమాదేవి, ఎడుముల సుజాత, విజయలక్ష్మి, మదీన, ఉమ, సునీత, అరుణ, తునికి విమల, కవిత, కొక్కుల సునీత, స్వరూప, శారదా, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఐక్యత చాటిన యూత్ కాంగ్రెస్ నాయకులు

- నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించే వరకు మా పోరాటం ఆగదు
- జమ్మికుంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్):**నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలి కానీ సంకెళ్లు కాదని మంగళవారం ఢిల్లీలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట యూత్ కాంగ్రెస్ నాయకులు బుడిగే శ్రీకాంత్.ఛలో ఢిల్లీ కార్యక్రమానికి నిరుద్యోగుల పక్షాన యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటుతూ కదం తొక్కిన జమ్మికుంట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు చేపట్టిన "సంసద్ ఘొరావ్ పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల నాయకులు పాల్గొన్నారు.మంగళవారం రోజున ఢిల్లీ జంతర్ మంతర్ లో మార్చ్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగుల పక్షాన ఉద్యోగం ఇవ్వండి కానీ సంకెళ్ళు కాదు అంటూ నినాదాలు ఇచ్చి పార్లమెంటు ను ముట్టడి చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నియంతృత్వం పరిపాలనకు వ్యతిరేకంగా, అన్ని రాష్ట్రాల నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్తుకు బానిసలుగా మార్చి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుద్దొని హెచ్చరించారు.బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి త్రివేది ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన "సంసద్ ఘొరావ్" పార్లమెంట్ ను ముట్టడి చేసి యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమంలో బీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వెంట ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## అభిమానులను సేవా కార్యక్రమాల వైపు మళ్లించిన ఘనత చిరంజీవిదే

- అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్):**గవర్నమెంట్ హాస్పిటల్లోని బ్లడ్ బ్యాంక్ లో సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యుత్ పిలుపు మేరకు గాలిపెల్లి కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం. కార్యక్రమానికి. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సినీ హీరోల అభిమానులను సేవా కార్యక్రమాల వైపు మళ్లించిన ఘనత పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి దేనని, రక్తదానం వల్ల ప్రమాదాల్లో గాయపడ్డ వారిని, అత్యవసర సమయాల్లో క్షతగాత్రుల ప్రాణాలను కాపాడగలిగిన వారిమి అవుతామని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి రక్తదానం చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో తాటిపల్లి ప్రభు, కిమ్ ఫాహద్, గట్టు ప్రశాంత్, మంథని సూరి, గాలి శ్రీను, గసికంటి గణేష్, కందుకూరి శివ, గుమ్మడి మధు, రుద్రారం వినయ్, ఎల్కటూరి మహేష్ బాబు, నాగరాజు, కరుణాకర్ పెద్ద సంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు.

# వికలాంగుల జీవితాల్లో వెలుగులు

- దివ్యాంగులకు అండగా ఆలయ ఫౌండేషన్
- పరికిపండ్ల నరహరికి కృతజ్ఞతలు : వడ్లూరి పోచయ్య



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్):**ఆలయ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది దివ్యాంగులకు చేయూతను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న గొప్ప మానవతావాది ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ తాను పుట్టిన గడ్డను మర్చిపోకుండా ఆలయ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది దివ్యాంగులకు కావలసిన పరికరాలను అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారు. కష్టంలో ఉన్నాను అని ఎవరైనా తమను సంప్రదిస్తే తక్షణమే స్పందించి వారికి చేయూతను అందించడంలో ఆలయ ఫౌండేషన్ ఎప్పుడు ముందంజలో ఉంటుంది. ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా సేవలు చేస్తూ వికలాంగుల పాలిట దేవుడిగా మారిన నరహరి ఐఏఎస్. ఆలయ ఫౌండేషన్ స్థాపించినప్పటి నుండి నేటి వరకు వందలాది మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిదిలో గల అంబేద్కర్ కాలనీకి చెందిన వడ్లూరి పోచయ్య అనే కార్మికుడు ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా గుణ సాగర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో విద్యా వైద్యం ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నాము మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో ఆలయ ఫౌండేషన్ ద్వారా నరహరి ఐఏఎస్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.


## పశువుల వారం అంగడి తై బజార్ వేలంపాట వాయిదా



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణం లోని పశువుల వారం అంగడి తై బజార్ ఫీజులు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలము పాటను మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి వేలములో 9 మంది మాత్రమే హాజరయ్యారు. సరిఅయిన కోరము హాజరు కాకపోడంతో తిరిగి ఈనెల 27 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు వేలము నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.కావున ఆసక్తి కలిగిన వారు, వేలములో పాల్గొనదలచిన వారు కమిషనర్, పురపాలక సంఘం-జమ్మికుంట పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి రూ. 2,00,000ల డిపాజిట్ డి.డి. రూపకముగా ఈనెల 26 బుధవారం సాయంత్రం 4.00 గంటల లోగా కార్యాలయములోని పౌర సేవా కేంద్రములో సమర్పించగలరని ఆయన తెలిపారు. అదే విధముగా రూ. 20,00,000ల సాల్వెన్సి సర్టిఫికేట్ , నో-డ్యూ సర్టిఫికేట్లు డి.డి.తో పాటుగా జతపరచగలరని ఆయన అన్నారు

## ఆకాంక్షలు నెరవేర్చకుంటే నిరసన తప్పదు

- టీజీఈజేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్) :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల సాధనకు తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పట్ల ఉదాసీనత పనికిరాదని టీటీజేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీఎస్ భవన్లో జరిగిన టీజిఇజేఏసీ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం టీజిఇజేఏసీ సెక్రెటరీ జనరల్ గా మడిపల్లి కాలి చరణ్, కో చైర్మన్లుగా ఐలేని కరుణాకర్ రెడ్డి, కట్ట రవీంద్ర చారి, తూముల తిరుపతి, పెద్ది విజయ్, ముల్కల కుమార్, శశిధర్ శర్మ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కోట రామస్వామి, మోసం అంజయ్య, పెండ్యాల కేశవరెడ్డి, ఖాజా మన్సూర్ అలీ, వంగ వెంకటేశ్వర్లు, పరుశురాముల గౌడ్, కోశాధికారిగా సంగెం లక్ష్మణరావు, అదనపు ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి, డాక్టర్ అరవింద్ రెడ్డి, ప్రవీణ్ రావు, వెంకన్న, రాజశేఖర్ రెడ్డి, అభినవ్, సురేందర్ రెడ్డి, రాజిరెడ్డి, అజయ్, గజన్ లాల్ ,గురు ప్రసాద్, నారాయణరెడ్డి, రాజమహేందర్ రెడ్డి పులి నగేష్ గౌడ్, మహిళా విభాగం చైర్మన్గా శారద, సెక్రటరీ జనరల్ గా ఎం. వీణ మహిళ బాధ్యులుగా సునీత, విజయలక్ష్మి, స్వరూప,భాగ్యలక్ష్మి, భూపేందర్ కౌర్ తదితరులు ఎంపికయ్యారు.గత సంవత్సరం నరకాలంగా ఎంతో ఓపికతో ఉద్యోగులు ఎదురు చూశారని ప్రభుత్వాలు స్పందించకుంటే తీవ్రమైన నిరసనను ఉద్యమ తీవ్రతను ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో టీఎన్జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహస్వామి కిరణ్ కుమార్ రాజేష్ భరద్వాజ్ హర్మిందర్ సుమంత్ రావు నారాయణ కరుణాకర్ నరసయ్య తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యులు పిఆర్టియు, టిఆర్టియు,యుటిఎఫ్ పెన్షనర్లు, ఇతర సంఘ నాయకులందరూ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌కు ప్రజలు వీఆర్‌ఎస్ ఇచ్చినా.. బుద్ధి మారడం లేదు

- బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులతోనే రెండోసారి ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి అయ్యారు
- బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్):**బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వి ఆర్ ఎస్ ఇచ్చి గద్దె దించిన ఇంకా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, చాభహంటాగ్బి ఆర్ఎస్ కరీంనగర్లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిజెపి పై, కేంద్ర మంత్రి బండి సంజయ్, అయోధ్య రామ మందిర అక్షింతలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రతి సారి హిందువుల మనోభాలు దెబ్బతినేలా వాక్యలు చేయడం బాధాకరమన్నారు.కేటీఆర్ అయోధ్య నుండి వచ్చినవి అక్షింతలు కావు., రేషన్ బియ్యం తెచ్చి అక్షింతల పేరుతో పంచి ప్రజలను మోసం చేశారని వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక వర్గం ఓట్ల కోసం, మద్దతు కోసం యావత్తు హిందు సమాజాన్ని కించ పరిచేలా కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. కేటీఆర్ మీ వ్యాఖ్యలను హిందూ సమాజం గమనిస్తుందని హిందువుల మనోబాలను కించ పరుస్తే మీ పార్టీకి పుట్టగతులు ఉండవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎన్నికల్లో తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బిఆర్ఎస్ నాయకుల తీరు మారడం లేదన్నారు. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ లేకపోకుండా పోయిందని , అలాంటి పార్టీ నేతలు బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి గురించి టిఆర్ఎస్ నేతలకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.భారతీయ జనతా పార్టీ ని, నాయకులను చులకన చేసి మాట్లాడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ప్రజలంతా ఒక్కటయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు..

## రాజకీయాల్లో ఊసరవెల్లిగా సునీల్ రావుకు పేరుంది

- మేయర్ హోదా ఇచ్చిందే బీఆర్ఎస్ పార్టీ
- అధికారం కోసం జోకే చరిత్ర సునీల్ రావుది
- నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్) :** నగరంలోని 37వ డివిజన్లోని మీకోసం కార్యాలయంలో నేడు నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం కేటీఆర్ ర్యాలికి యువత నుంచి వచ్చిన స్పందన చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లాగులు తడిశాయన్నారు.కేటీఆర్ ను విమర్శించే స్థాయి సునీల్ రావుకు లేదన్నారు. కేటీఆర్ కాలి గోటికి కూడా సునీల్ రావు సరిపోడనీ విమర్శించారు.సునీల్ రావుకు మేయర్ హెుదా ఇచ్చిందే బి.అర్.ఎస్.పార్టీ అని గుర్తు చేశారు.అధికారం కోసం పార్టీ నాయకులను జోకే చరిత్ర సునీల్ రావుదని విమర్శించారు.దొడ్డిదారిన పదవి పొంది కోట్లు సంపాదించాడన్నారు.కరీంనగర్ రాజకీయాల్లో ఊసర వెళ్ళిగా సునీల్ రావుకు పేరుందని విమర్శించారు.ఊసర వెల్లి సునీల్ రావు పట్ల బండి సంజయ్ జాగ్రత్త గా ఉండాలని కేంద్ర మంత్రి కి సూచించారు.అత్యంత అవినీతి పరుడు ఎవరని గూగుల్ లో వెతికితే సునీల్ రావు పేరు వస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలను విమర్శిస్తే సునీల్ రావు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్మార్ట్ సిటీ లో బండి సంజయ్ పాత్ర లేదని బిఅర్ఎస్ లో ఉన్నప్పుడు విమర్శించిన విషయం సునీల్ రావు మరిచి పోయావా అని ఎద్దేవా చేశారు.కరీంనగర్ అభివృద్ధి మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తోనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఇటు కేంద్ర మంత్రి సంజయ్ పై రాష్ట్ర మంత్రి పొన్నం పై చల్ల హరి శంకర్ విరుచుకపడ్డారు. బి.అర్.ఎస్ ప్రభుత్వ హయంలోనే కరీంనగర్ అన్నివిధాల అభివృద్ధి చెందిన విషయం మంత్రి పొన్నం ప్రభాకర్ తెలుసుకో.15 నెలల కాలంలో మంత్రిగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు ఏంచేశారో చెప్పాలని డిమాండ్ చేసారు. కెసిఆర్ కు దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉంది అన్న విషయం బండి సంజయ్ కు ఎలా తెలిసింది. అందులో పని చేశారా అని ఎద్దేవా చేసారు.రేవంత్ రెడ్డి దగ్గర మెప్పు పొందేదుకే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారన్నారు.బండి సంజయ్ కు దమ్ముంటే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మీద మాట్లాడాలని హితవు పలికారు.కెసిఆర్ కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ కలిసి డైవర్షన్ డ్రామాలు చేస్తున్నారని వారు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో చల్ల హరి శంకర్ తో పాటు బిఆర్ ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బొంకూరి మోహన్,కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ మైనార్టీ అధ్యక్షులు నవాజ్, పార్టీ డివిజన్ అధ్యక్షులు నేతి చంద్రశేఖర్, ఆరె రవి గౌడ్, జెల్లోజి శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, రాజేందర్, దుడెల్ల ప్రశాంత్,కర్రే అనిల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నారదాసు వసంతరావు, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి గారు మెరుగు శ్రీనివాస్ గౌడ్, ఉమా శంకర్, ఒడ్నాల రాజు, సతినేని శ్రీనివాస్, గూడెల్లి రాజ్ కుమార్, మంచి కట్ల కిషోర్, నరసింగరావు, మైనార్టీ నాయకులు సయీమ్ మహిళా నాయకురాలు గంటల రేణుక, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఉల్లాసంగా అల్ఫోర్స్ హై స్కూల్ వార్షికోత్సవ సంబురాలు



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్) :** విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు నైతిక విలువల పట్ల అవగాహన పెంపొందిం చాలని తద్వారా సమాజంలో సముచిత స్థానాన్ని పొందుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని కిసాన్ నగర్ లో ప్రవేట్ మందిరంలో బ్లాసూమ్ పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ హై స్కూల్ కిసాన్ నగర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా తల్లిదండ్రులను నిర్దేశించినటువంటి లక్ష్యాలను చేరుకొని సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచిస్తూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలో నేర్చుకున్నటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు.ఈ క్రమంలో విద్యార్థులు మరింత దృష్టి సారింప చేసి, మార్పులు అనుగుణంగా వ్యవహరిస్తూ అగ్రభాగాన ప్రముఖంగా నిలవాలని కోరారు. పలు దేశాలైన ఆస్ట్రేలియా, కెనడా, అమెరికాలో విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఎప్పుడు కూడా దేశం అభివృద్ధి చెందాలనే తపనతో ఉంటారని ప్రతి విద్యార్థి కూడా వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనడమే కాకుండా విజయం సాధించాలని మరి లక్ష్యాలను నెరవేర్చు కోవాలని చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తూ ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



- ప్రత్యేక యాప్‌లను రూపొందించిన నిర్వాహకులు
- మ్యాచ్ అయ్యే వరకు సెల్ఫోన్లోనే యువత
- క్రికెట్ ఆటలో ప్రతిదానిపై పందాలే
- అన్లైన్లో బెట్టింగ్‌కు ప్రత్యేక ఐడీ.. అడ్వాన్స్ చెల్లింపులు
- లక్షలు నష్టపోతున్న యువత... అప్పుల పాలై ఆత్మహ్యతలు
- పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి



# కోరలు చాస్తున్న బెట్టింగ్ జాడ్యం..

**సప్త వ్యాసనాలల్లో లేని కొత్త వ్యసనం ఒకటి.. దశాబ్ద కాలంగా రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంత యువతను పెడదోవ పట్టిస్తూ.. పీల్చి పిప్పి చేస్తోంది. ఆ వ్యసనం పేరే క్రికెట్ బెట్టింగ్. గత పది పదిహేనేళ్ల క్రితం మొదలైన ఈ క్రికెట్ బెట్టింగ్ వ్యసనం.. మొదట్లో కేవలం ఇండియా టీమ్ ఆడే మ్యాచ్ లకు మాత్రమే ఉండేది . రాను రాను ఇది మరింత ముదిరి పాకాన పడింది. ఆడేది వన్డేనా.. లేక టెస్ట్ మ్యాచ్ అనే బేధం లేకుండా.. ఆడేది భారత జట్టా .. విదేశీ జట్టా అని చూసుకోకుండా గుడ్డెద్దు చేలో పడ్డ సామెతగా కొందరు క్రికెట్ ఆటపై పూర్తిగా అవగాహన లేకుండానే బెట్టింగ్ లకు పాల్పడుతున్నారు.**


**కోదాడ, నినాదం :** ముఖ్యంగా టి -20 మ్యాచ్ లు ప్రారంభమైనప్పటి నుంచి బెట్టింగ్ జాఢ్యం ఊపందుకుంది .దీనికి తోడు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఐపిఎల్ యువతను మరింత కట్టి పడేసింది .ఒకే సీజన్ లో వరసగా సుమారు 90 కి పైగా మ్యాచ్ లు జరుగుతుండటంతో .. బెట్టింగ్ ల జోరుకు అడ్డుకట్ట అనేదే లేకుండా పోయింది . మార్చి 22 వ తేదీ ఐపిఎల్ ప్రారంభం కావడంతో బెట్టింగ్ రాయుళ్ల హవా మొదలైంది . బెట్టింగ్ లకు బానిసలుగా మారిన చాలా మంది అమాయకులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా .. తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు . ఐపిఎల్ లో ప్రతి రోజు ఏదో ఒక క్రికెట్ మ్యాచ్ జరుగుతూనే ఉంది .కాబట్టి బెట్టింగ్ వ్యవహారం ముడుపువ్వులు ఆరు కాయలు అన్నట్లు సాఫీగా సాగిపోతుందని .. ఆనోట ఈ నోటా జనం చెప్పుకుంటున్నారు .ఈ క్రికెట్ బెట్టింగ్ లలో మధ్యవర్తులే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిసింది .వీరు కమీషన్ పద్దతిలో బెట్టింగ్ సొమ్ము ను గూగుల్ పే , ఫోన్ పే ల ద్వారా అటూ ఇటూ చేరవేస్తున్నట్లు సమాచారం .అయితే ఈ బెట్టింగ్ లకు పాల్పడుతున్నవారిలో యువకులతో పాటు .. కొంతమంది ప్రభుత్వ , ప్రయివేట్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులే ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి .

**ప్రత్యేక యాప్లో సెల్ఫోన్లోనే బెట్టింగ్**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు నడుస్తుంటే అందులోని ప్రతివిభాగంపైనా యువత బెట్టింగ్ కాస్తున్నారు. బెట్టింగ్ నిర్వాహకులు క్రికెట్ కోసం ప్రత్యేక యాప్లను రూపొందించారు. నేరుగా సెల్ఫోన్ ద్వారానే బెట్టింగ్ కాచేందుకు వీలు ఏర్పడింది. నిర్వాహకులు ప్రత్యేక యాప్లలో ముందస్తుగానే బెట్టింగ్ ఆడదల్చిన యువత నుంచి రూ.5 వేల నుంచి లక్షల వరకు డబ్బుల్ని ఫోన్పే, గూగుల్పే ఇతర ఆన్లైన్ పేమెంట్స్ చేయించుకుంటున్నారు. బెట్టింగ్ పెట్టేవాళ్లకు ప్రత్యేక ఐడీ కూడా ఇస్తున్నారు. సదరు ఐడీదారుడు రెగ్యులర్గా బెట్టింగ్ పెట్టిన ఎమౌంట్ చెల్లించేలా చూస్తున్నారు. ఒక వేల డబ్బులు పోగొట్టుకుని పేమెంట్ చేయలేని ఐడీలను అవసరమనుకుంటే బ్లాక్ చేస్తున్నారు.

**ప్రతిదానిపైనా పందెం..**

క్రికెట్ ఇతర క్రీడల కంటే ప్రత్యేకమైన ఆటగా చూస్తాం. క్రికెట్లో బౌలర్, బ్యాట్స్ మెన్, ఆల్రౌండర్, కీపర్ ఇలా వేర్వేరు విభాగాల్లో ఆడే వాళ్ళు ఉంటారు . వీటితో పాటు అద్భుతమైన క్యాచ్లు, వండర్ త్రో ఇలా ప్రతిదీ క్రికెట్లో ప్రత్యేకంగా చూస్తాం. అందుకే బెట్టింగ్ రాయుళ్లు కూడా ప్రతి అంశంలోనూ బెట్టింగ్ కాస్తున్నారు. ప్రత్యేక యాప్లలో బంతి బంతికీ, రన్స్ కు, ఒవర్ కు, ఫోర్లు, సిక్సు, క్యాచ్లు, జట్టు విజయంతో పాటు టాస్పైన కూడా పందెం కాస్తున్నపరిస్థితి ఉంది. ఇలా యాప్లలో దేనిపైన ఎంతైనా పందెం కాచి బెట్టింగ్ పెట్టే అవకాశం కల్పిస్తున్నారు. యువత తమకు నచ్చిన టీమ్స్ను బట్టి బెట్టింగ్లో ఎమౌంట్ పెడుతున్నారు. ఫేవరేట్ క్రికెటర్ను బట్టి కూడా పందెం కాస్తున్నారు. అత్యధిక సార్లు కప్ గెల్చిన చైన్నై, ముంబయితో పాటు హైదరాబాద్, బెంగుళూర్, రాజస్థాన్, కోల్కతా, గుజరాత్ ఇలా ఇతర టీమ్స్ను బట్టి బెట్టింగ్ కాస్తున్నారు. కొందరైతే తమ అభిమాన క్రికెటర్ అంటే పడిచస్తారు. ధోనీ, కోహ్లి, రోహిత్, గిల్, సూర్యకుమార్ యాదవ్, ఆర్దిక్పాండ్య, బూమ్రా, రిషప్పంత్, శ్రేయస్ అయ్యర్ వంటి ఇండియా క్రికెటర్లో పాటు ఫారస్ క్రికెటర్లలోనూ మంచి ప్లేయర్స్ ఆటపైన కూడా బెట్టింగ్ కాస్తున్నారు.



**అప్పుల ఊబిలో యువత.. నిఘా పెంచాలి**

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో బెట్టింగ్ పెట్టి ప్రతి సీజన్లోనూ యువత అప్పుల పాలవుతున్నారు. ఆటపై డబ్బులు పెడితే తక్కువ కాలంలోనే లక్షాధికారులు కావచ్చన్న అత్యాశతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఆటపై అంచనా లేకపోయినా ఉన్నా క్రికెట్ ఏ క్షణాన ఏ మలుపు తిరుగుద్దో ఆడేవాళ్లకు సైతం అంతు చిక్కదు. అయినా యువకులు ఆశపడి డబ్బులు పెట్టి బెట్టింగ్లో పాల్గొంటున్నారు. ఆన్లైన్ నిర్వాహకులు బెట్టింగ్ రాయుళ్లను ఉసిగొల్పేలా ఏఏ టీమ్స్ మ్యాచ్ ఆడుతాయో బెట్టింగ్ రేట్ను నిర్ణయిస్తారు. తక్కువ పెట్టి ఎక్కువ మొత్తంలో సంపాదించవచ్చన్న భ్రమలో పడి ఉన్న సొమ్మంతా గుల్ల చేసుకుంటున్న వాళ్ళే అధికంగా ఉన్నారు. అయితే బెట్టింగ్ను సైతం సొమ్ము చేసుకుని బాగుపడుతున్న వాళ్లు సైతం లేకపోలేదు. అయితే అత్యధిక మంది యువత మాత్రం నష్టపోతున్నారు. . ఇంట్లో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పూర్తిస్థాయిలో నిఘ ఉంచాలి. ఫోన్లో ఎవరితో ఎక్కువ మాట్లాడుతున్నారు ఏమైనా డబ్బులు ట్రాన్సాక్షన్ చేస్తున్నారా లేదా అని గమనించాలి.

### ఐపిఎల్ క్రికెట్ టోర్నీ సందర్భంగా బెట్టింగ్‌పై నిఘా

**– కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి**



ఐపీఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా కోదాడ సబ్ డివిజన్ పరిధిలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్ శాఖ నిఘా ఉంచాం. బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, కుటుంబాలు నాశనం అవుతున్నాయని, బెట్టింగ్ సంస్కృతికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి. ముఖ్యంగా యువత బెట్టింగ్ మాఫియా మాయలో పడవద్దు. ఇది అత్యంత ప్రమాదకరమైనది వ్యసనం. పౌరులను, యువతను, విద్యార్థులను ఎవరైనా బెట్టింగులకు ప్రోత్సహించిన, బెట్టింగులు పెట్టడానికి ప్రలోభాలకు గురిచేసిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం. బెట్టింగ్ లకు పాల్పడేవారి, బెట్టింగ్ నిర్వాహకులు, మధ్యవర్తులు ఎవరైనా ఉంటే వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు ఇవ్వాలి.

# నినాదం మార్కెట్ NINADAM MARKET

## మే 1 నుంచి ఏటీఎం నిబంధనలు మార్పు..



మీరు ఏటీఎం నుంచి విత్‌డ్రా చేస్తుంటారా.. అయితే మే 1వ తేదీ నుంచి ఏటీఎం విత్‌డ్రాలో నిబంధనలు మారనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఏటీఎంల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఛార్జీలను పెంచుకునేందుకు ఆర్బీఐ బ్యాంకులకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. మీకు నుంచి నుండి పదే పదే డబ్బులు తీసుకునే అలవాటు ఉంటే, కొన్ని రోజుల్లోనే ఈ అలవాటును సరిదిద్దుకోవాల్సి ఉంటుంది. మే 1 నుండి ఏటీఎం నుండి డబ్బు తీసుకోవడం ఖరీదైనదిగా మారబోతోంది. ఏటీఎం ఇంటర్‌చేంజ్ ఫీజులను పెంచడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఏదైనా ఉపసంహరణ జరిగితే లేదా హోమ్ బ్యాంక్ నెట్‌వర్క్ వెలుపల ఉన్న నుండి బ్యాలెన్స్ తనిఖీ చేస్తే అది మీకు మునుపటి కంటే కొంచెం ఎక్కువ ఖర్చు అవుతుంది.

**ఏటీఎం ఛార్జీలు ఎంత పెరుగుతాయి?**

గతంలో మీరు మీ హోమ్ బ్రాంచ్ బ్యాంకు ఏటీఎం నుండి కాకుండా వేరే బ్యాంకు ఏటీఎం నుండి డబ్బు తీసుకుంటే మీరు రూ. 17 చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు అది రూ. 19 అవుతుంది. ఇతర బ్యాంకు నుండి బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి, గతంలో ఒకరు 6 రూపాయలు చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడది 7 రూపాయలకు పెరగనుంది.

**ఉచిత లావాదేవీ పరిమితి:** లావాదేవీ రుసుము ఇతర బ్యాంకు ఏటీఎం నుండి మాత్రమే వసూలు చేయబడుతుంది. మీరు ఉచిత లావాదేవీ పరిమితిని దాటినప్పుడు మెట్రో నగరాల్లో, హోమ్ బ్యాంక్ కాకుండా ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి ఉచిత లావాదేవీల పరిమితి 5 అయితే, మెట్రోయేతర నగరాల్లో ఉచిత లావాదేవీల పరిమితి 3. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పంపిన ఫీజులను పెంచే ప్రతిపాదనను రిజర్వ్ బ్యాంక్ ఆమోదించింది.

## మీరు విమానంలో ప్రయాణిస్తున్నారా.. ఇవి తీసుకెళ్తే భారీ జరిమానా



మీరు విమాన ప్రయాణం చేస్తారా.. అయితే మీ వెంట ఎలాంటి వస్తువులు తీసుకెళ్తున్నారు ప్రయాణంలో కొన్ని వస్తువులను వెంట తీసుకెళ్తే భారీ జరిమానా విధిస్తారు ఎయిర్‌పోర్ట్ అధికారులు. అందుకే విమానంలో ప్రయాణం చేసేవారు ఎలాంటి వస్తువులను తీసుకెళ్లాలి..? ఎలాంటి వస్తువులపై నిషేధం ఉంటుందనే విషయం ముందస్తుగానే తెలుసుకోవడం చాలా ముఖ్యం.. సురక్షితమైన విమాన ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని, విమానాశ్రయం తన నిబంధనలలో మార్పులు చేస్తుంటుంది. ఈ ప్రత్యేక మార్పులు దుబాయ్ విమాన ప్రయాణికుల కోసం. ఇటీవల చేసిన మార్పుల ప్రకారం.. సాధారణంగా ప్రజలు క్యాబిన్ బ్యాగ్‌లో మందులు వంటి అవసరమైన వస్తువులను, ముఖ్యంగా మందులను తీసుకెళ్లవచ్చు. అయితే ఇప్పుడు దుబాయ్ వెళ్లే విమానాల్లో ఇది సాధ్యం కాదు. మీరు అన్ని రకాల మందులను తీసుకెళ్లలేరు. కొత్త నిబంధనల ప్రకారం, మీరు అనుమతించిన వస్తువులను మాత్రమే తీసుకెళ్లాలి. సురక్షితమైన విమాన ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని, విమానాశ్రయం తన నిబంధనలలో మార్పులు చేస్తుంటుంది. ఈ ప్రత్యేక మార్పులు దుబాయ్ విమాన ప్రయాణికుల కోసం. ఇటీవల చేసిన మార్పుల ప్రకారం.. సాధారణంగా ప్రజలు క్యాబిన్ బ్యాగ్‌లో మందులు వంటి అవసరమైన వస్తువులను, ముఖ్యంగా మందులను తీసుకెళ్లవచ్చు. అయితే ఇప్పుడు దుబాయ్ వెళ్లే విమానాల్లో ఇది సాధ్యం కాదు. మీరు అన్ని రకాల మందులను తీసుకెళ్లలేరు. కొత్త నిబంధనల ప్రకారం, మీరు అనుమతించిన వస్తువులను మాత్రమే తీసుకెళ్లాలి చాలా సార్లు వ్యక్తులు తమకు తెలియకుండానే అలాంటి వస్తువులను తమ వెంట తీసుకెళ్తుంటారు. వీటిని విమానంలో తీసుకెళ్లడం చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. దుబాయ్ ఫ్లైట్‌లో చెక్-ఇన్ లగేజీతో పాటు క్యాబిన్ బ్యాగేజీలో ఏమి ప్యాక్ చేయవచ్చు. మీరు దుబాయ్ వెళ్లాలని ప్లాన్ చేస్తున్నట్లయితే ఇది త తెలుసుకోవడం చాలా ముఖ్యం. దుబాయ్ ప్రయాణంలో మీరు చాలా నియమాలను పాటించాలి. బ్యాగులో ఎలాంటి లగేజీ తీసుకెళ్తున్నారో మీరే చూసుకోవాలి. వీటిని బ్యాగ్‌లో తీసుకెళ్లలేరు: మైకము కలిగించే కొకైన్, హెరాయిన్, గసగసాలు, నార్కోటిక్ డ్రగ్స్, తమలపాకులు, కొన్ని మూలికలు మొదలైనవి కూడా తీసుకెళ్లలేరు. ఏనుగు దంతాలు, ఖడ్గమృగాల కొమ్ము, జూదం సాధనాలు, మూడు పొరల చేపలు పట్టే వలలు, బహిష్కరించిన దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులను తీసుకెళ్లడం కూడా నేరంగా పరిగణిస్తారు. అలాగే ప్రింటెడ్ మెటీరియల్, ఆయిల్ పెయింటింగ్స్, ఛాయాచిత్రాలు, పుస్తకాలు, రాతి విగ్రహాలను కూడా తీసుకెళ్లకూడదు. నకిలీ కరెన్సీ, ఇంట్లో తయారుచేసిన ఆహారం, ఇంట్లో తయారు చేసిన నాన్ వెజ్ కూడా తీసుకెళ్లకూడదు. ఒక ప్రయాణికుడు నిషేధిత వస్తువులను తీసుకువెళుతున్నట్లు తేలితే, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. తీసుకెళ్లాల్సినవి: దుబాయ్‌కి వెళ్లేటప్పుడు తీసుకెళ్లడానికి అనేక ఉత్పత్తులు ఉన్నాయి. ఈ జాబితాలో మొక్కలు, ఎరువులు, మందులు, వైద్య పరికరాలు, పుస్తకాలు, సౌందర్య సాధనాలు, ప్రసార, వైర్‌లెస్ పరికరాలు, మద్య పానీయాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఇ-సిగరెట్లు, ఎలక్ట్రానిక్ హుక్కా ఉన్నాయి. తీసుకెళ్లేందుకు సాధ్యం కాని మందులు: బీటామెథోడాల్, ఆల్ఫా-మిథైల్ఫెనిడైల్, గంజాయి, కోడాక్సిమ్, ఫెంటానిల్, గసగసాల గడ్డి, మెథడోన్, నల్లమందు, ఆక్సికోడోన్, ట్రైమెపెరిడిన్, ఫెనోపెరిడిన్, కాథనోన్, కోడైన్, అంఫేటమిన్.



## గోల్డ్ బాండ్స్ ఉన్న వారికి ఆర్‌బీఐ అలెర్ట్..

బంగారం అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు మంచి పెట్టుబడి ఎంపిక. ప్రపంచంలో ఉన్న అనిశ్చితి కారణంగా బంగారం విలువ భారీగా పెరుగుతుంది. ఈ సమయంలో చాలా మంది పెట్టుబడిదారులు బంగారాన్ని అమ్మేందుకు కూడా ఉత్సాహంగా చూపుతున్నారు. ఈ నేపథ్యంలో భారతదేవంలో గోల్డ్ బాండ్స్ ద్వారా పెట్టుబడి పెట్టిన వారికి ఆర్‌బీఐ గుడ్ న్యూస్ చెప్పింది. సాధారణంగా భారతదేశంలో బంగారాన్ని ఆభరణాలు కిందే ఎక్కువ మంది కొంటూ ఉంటారు. అందువల్ల దేశంలో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. బంగారం దిగుమతులను కంట్రోల్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గోల్డ్ బాండ్స్ జారీ మొదలుపెట్టింది. ముఖ్యంగా పెట్టుబడిలా బంగారం కొనుగోలు చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడంతో పెద్ద సంఖ్యంలో ప్రజలు ఈ గోల్డ్ బాండ్స్‌ను కొనుగోలు చేశారు. అయితే ఎస్‌జీబీలో పెట్టుబడి పెట్టి, దానిని ముందస్తుగా రీడీమ్ చేసుకోవాలని ప్లాన్ చేసే ఆర్‌బీఐ గుడ్ న్యూస్ చెప్పింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 2025 కోసం ఎస్‌జీబీ ప్రీ మెచ్యూర్ తేదీలను ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా మూడు ఎస్‌జీబీ సిరీస్‌ల మెచ్యూరిటీ కంటే ముందే ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇచ్చారు.

**ప్రీ మెచ్యూర్ అయ్యే బాండ్లు ఇవే**

ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం మూడు సిరీస్‌ల ఎస్‌జీబీ బాండ్రలను ఏప్రిల్ 2025 నాటికి ముందస్తుగా రీడీమ్ చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ బాండ్లు అంటే అక్టోబర్ 16, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 16, 2025న విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ బాండ్లను అక్టోబర్ 23, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 23, 2025న ప్రీ మెచ్యూర్ స్కీమ్‌లో భాగంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ బాండ్లను ఇది అక్టోబర్ 30, 2017న జారీ చేశారు. వీటిని ఏప్రిల్ 30, 2025న ఉపసంహరించుకోవచ్చు.

**ప్రీ మెచ్యూర్ ధర నిర్ణయం ఇలా**

ఎస్‌జీబీ పథకం కింద ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన గత మూడు ట్రేడింగ్ రోజులలో 999 స్వచ్ఛత కలిగిన బంగారం సగటు ధర ఆధారంగా బంగారు బాండ్ల ప్రీ మెచ్యూర్ ధర నిర్ణహిస్తారు. ఈ ఎస్‌జీబీ పథకాన్ని 2015-16 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించారు. చివరి ఎస్‌జీబీ బాండ్లను ఫిబ్రవరి 2024లో జారీ చేశారు. ఈ పథకం కింద, పెట్టుబడిదారులు పెరుగుతున్న బంగారం ధరల ప్రయోజనాన్ని పొందడంతో పాటు ఏటా 2.5 శాతం వడ్డీని కూడా పొందవచ్చు.

## వారసులకు గుడ్ న్యూస్.. రూ. 78వేల కోట్లు ఈజీగా విత్ డ్రా..!

మన దేశంలో లెక్కలేనన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు పనిచేస్తున్నాయి. ఆయా బ్యాంకుల్లో లక్షల్లో సేవింగ్స్ అకౌంట్లు ఉన్నాయి. ఈ అకౌంట్లలో చాలా మంది తమ డబ్బును విత్ డ్రా చేసుకోకుండా అలాగే వదిలేశారు. అంటే క్లయిమ్ చేయలేదు. అలా క్లయిమ్ చేయని డబ్బు ఏకంగా రూ. 78,213కోట్లు ఉంది. ఆయా అకౌంట్లకు వాస్తవ హక్కు దారులు మనుగడలో లేకపోవడంతో అకౌంట్లను పట్టించుకున్నవారు లేరు. ఫలితంగా ఆ అకౌంట్లలో ఉన్న డబ్బంతా అలాగే ఉండిపోయింది. అయితే ప్రభుత్వం ఈ డబ్బును విత్ డ్రా చేసుకునేందుకు వీలుగా సులభతరమైన ప్రత్యేక విధానాన్ని తీసుకొస్తోంది. కేవలం కొన్ని పత్రాలు సమర్పించడం ద్వారా నామినీలో ఆ డబ్బును విత్ డ్రా చేసుకునే వెసులబాటు కల్పిస్తోంది.దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో కొన్ని లక్షల సంఖ్యలో అకౌంట్లు ఉన్నాయి. వాటిల్లో చాలా ఖాతాలు ఏళ్లుగా వినియోగంలో లేవు. అలాంటి ఖాతాల్లో కొన్ని వేల కోట్ల రూపాయలు మూలుగుతున్నాయి. వాటిని విత్ డ్రా చేసుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. వీటినే అన్ క్లయిమ్డ్ డిపాజిట్లు అని పిలుస్తారు. దేశంలోని అన్ని బ్యాంకుల్లోనూ ఈ తరహా అకౌంట్లు ఉన్నాయి. ఇలాంటి అకౌంట్లలోని నగదును విత్ డ్రా చేయాలంటే ఆ ఖాతాదారుడు ఉండాలి.. ఒకవేళ ఖాతాదారుడు మరణిస్తే నామినీకి హక్కు ఉంటుంది. అయితే నామినీకి అకౌంట్ విషయం తెలియకపోతే వారు దానిని పట్టించుకోరు. ఫలితంగా అందులో ఉన్న డబ్బులు అలాగే మురిగిపోతున్నాయి. అలా అన్ని బ్యాంకుల్లో కలిపి ఏకంగా రూ. 78,213కోట్లు ఉన్నాయని రిజర్వ్ బ్యాంకు చెబుతోంది. అలాంటి వాటిని విత్ డ్రా చేసుకునేలా భారత ప్రభుత్వం ఓ సులభమైన విధానాన్ని అందుబాటులోకి తెస్తోంది. ఈ విధానంలో కొన్ని పత్రాలు అవసరం రావచ్చు. వాటిల్లో ఒక దరఖాస్తు, డిక్లరేషన్ ఫారాలతో పాటు కొన్ని ముఖ్యమైన గుర్తింపు పత్రాలు ఉంటాయి. ఆ విధానం ఏంటి? అన్



క్లయిమ్డ్ డిపాజిట్లను ఎలా విత్ డ్రా చేసుకోవాలి? తెలియాలంటే ఈ కథనం పూర్తిగా చదవాల్సిందే.

## చెన్నూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



.చెన్నూరు మార్చి 25 (నినాదం న్యూస్): 2025-2026 సంవత్సరానికి సంబంధించిన చెన్నూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా, అసోసి యేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు పూర్తి చేయబడ్డాయి. అధ్యక్షుడు ఎం. కార్తిక్ కుమార్ ఉపాధ్యక్షుడు ఎస్. రమేష్ సాధారణ కార్యదర్శి ఎస్. నిరంజన్ జాయింట్ కార్యదర్శి బి. రాజేష్ కోషాధికారీ పి. లక్ష్మణ్ గౌరవ అధ్యక్షుడు పి. మల్లేశం గౌడ్ ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినప్పటికీ, ఈ కొత్త కార్యవర్గం బార్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం ప్రతి విధమైన కృషిని చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని సభ్యులు స్వచ్ఛందంగా కృషి చేస్తూ, వారు చేసే పనుల్లో నిబద్ధతతో ముందుకు సాగాలని కోరుకున్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే జైలుకే

### -కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల ప్రతినిధి, మార్చి 25(నినాదం న్యూస్): లింగ నిర్ధారణ పరీక్ష చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ లతో కలిసి పి.సి.పి.ఎన్.డి.టి. గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 52 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ ఆసుపత్రులలో, 48 ప్రైవేట్ వైద్యుల ద్వారా సెంటర్లు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో "బ్రూణ హత్యలు ఆపేద్దాం. ఆడపిల్లలను రక్షించుకుందాం..." అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే ఒక స్నేహితురాలు, ఒక సోదరి, ఒక బామ్మ, ఒక ఇల్లాలు, ఒక తల్లిని కోల్పోతామని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలలో తగ్గిన బాలికల నిష్పత్తిపై సమగ్ర విచారణ జరుపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో అన్ని సౌకర్యాలు ఉండాలని, వైద్యుల వివరాలు, అందిస్తున్న సేవల సంబంధిత ధరల పట్టిక ప్రదర్శించాలని, స్కానింగ్ మిషన్ వద్ద ఎలాంటి పోస్టర్లు ఉంచకూడదని, స్కానింగ్ సెంటర్ విశాలంగా ఉండాలని తెలిపారు. అనుమతి కలిగిన స్కానింగ్ సెంటర్ సంబంధిత వైద్యులు అందుబాటులో లేని సమయంలో ఆయా స్కానింగ్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. క్రొత్తగా 5 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రతిపాదనలలో అన్ని సౌకర్యాలు కలిగిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేసిన వారి వివరాలను హార్డ్స్క్ భద్రపరచాలని, గర్భవతుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలని, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ పరికరాలు, ఎక్స్-రేలకు సంబంధించిన వైద్యులు, సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉండాలని, లేని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు ప్రకారం 268 ప్రైవేట్ ఆసుపత్రులు (డెంటల్, ల్యాబ్లు, పిజియోథెరపి, క్లినిక్లు, ఆయుష్ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు) నమోదు చేసుకోవడం జరిగిందని, అన్ని కేంద్రాలను బృందాల ద్వారా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు అందుబాటులో లేని కేంద్రాలను మూసి ఉంచాలని తెలిపారు. జిల్లాలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి.లు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు, ప్రైవేట్ ఆయుర్వేద వైద్యులు అల్లోపతి వైద్యం చేయకూడదని, ఒకవేళ చేసినట్లుగా నిర్ధారణ అయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ధర్మారం మార్చ్ 25 (నినాదం న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పలుచోట్ల నిన్నటి నుండి ధర్నా కార్యక్రమాలు చేపట్టారు అలాగే ఈరోజు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆశ వర్కర్లు వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కోరుతూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రూపా రాణి, అంజలి, స్వప్న లత, గాలి పెల్లి సుగుణ, సరిత ,మమత, జలజ, తదితరులు పాల్గొన్నారు.


## ఒకరి అరెస్ట్.. రిమాండుకు తరలింపు



పెద్దపల్లి,మార్చి25(నినాదం న్యూస్): కోర్టు కు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న చంద్రగిరి రమేష్ ను మంగళవారం పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు రిమాం డుకు తరలించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెద్ద పల్లి పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చంద్రగిరి రమేష్ కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. పెద్దపల్లి జుడీషియల్ మేజిస్ట్రేట్ నాన్ బెయిల్ వారెంట్ జారీ చేయడం తో రమేష్ ను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై లక్ష్మణ్ రావు తెలిపారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల ప్రత్యేక చర్యలు





.చెన్నూర్ మార్చ్ 25 (నినాదం న్యూస్): జైపూర్ మండల పరిధిలోని ఇందారం ఎక్స్ రోడ్ నుండి గోదావరి బ్రిడ్జి వైపు గల ప్రధాన రహదారి వెంబడి సోలార్ సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మంగళవారం పౌనూ ర్ ఎక్స్ రోడ్ వద్ద మూడు కెమెరాలను,ఐ కె వన్ ఎ గని దారి చౌరస్తాలో రెండు కెమెరాలు కమ్యూనిటీ పోలీస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటును ఎస్సై శ్రీధర్ తో కలిసి ఏసీపి వెంకటేశ్వర్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కొందరు ఎక్కువగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా పోలీసు వారి దృష్టికి వచ్చిందన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరనిగా ఉంటుందన్నారు.నేరాలు జరిగినప్పుడు ప్రజలు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వివరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాలు అదుపులో ఉంటాయన్నారు.ఇందారం సమీపంలో జరుగుతున్న నేర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన రామారావు పేట, ఇందారం గ్రామ ప్రజలను అభినందించారు.

## బిజెపి బలోపేతానికి కృషి

### -జిల్లా ప్రధాన కార్యదర్శి కడారిఅశోక్ రావు



.సుల్తానాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లాలో బిజెపి పార్టీ బలోపే తానికి తన వంతు కృషి చేస్తానని నూతన జిల్లా ప్రధాన కార్య దర్శి కడారి అశోక్ రావు సంతోషం వ్యక్తం చేశారు. సుల్తానా బాద్ మండలం సుద్దాల గ్రామానికి చెంది న కడారిఅశోక్ రావు ను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించామని జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ప దవిని అప్పగించిన బిజెపి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే గు జ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీ వరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా నని అన్నారు. అలాగే జిల్లాలోని ప్రతి కార్యకర్తతో సమన్వయంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన కడారి అశోక్ రావుకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ ఆదాయం పెంచుకొని పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

- 100శాతం పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ
- ఆదాయం పెంచుకునేలా పట్టణాలలో పన్నుల రీ-అసిస్మెంట్ చేయాలి
- 3 మున్సిపాలిటీలు,రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీక్ష



.పెద్దపల్లి, మార్చి25(నినాదం న్యూస్): అనవసర ఖర్చులు తగ్గించి, మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 3 మున్సిపాలిటీలు,రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ.తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఆదాయ వనరుల పై కౌన్సిల్ సమావేశంలో చర్చ నిర్వహించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి సారించాలని అన్నారు.మన మున్సిపల్ పరిధిలో ఆదాయాన్ని పెంచుకున్నప్పుడే మన వార్డులు డివిజన్లలో మరింత అభివృద్ధికి అవకాశం ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఆదాయం పెంచుకున్న సందర్భంలో మనకు కావాల్సిన అభివృద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ 100 శాతం పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.ప్రస్తుతం పట్టణాలను సుందరంగా, ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందనీ,ఇంకను ఆదాయ మార్గాలు పెంచుకున్నప్పుడు పలు రకాల, మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. పట్టణాలలో ఆదాయం మార్గాలు పెంచుకునేందుకు పన్నుల అవసరమైన చోట రీ-అసెస్మెంట్ చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యయాలు తగ్గించుకుంటూ, ఆదాయాన్ని జాగ్రత్తగా వాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలనీ తెలిపారు.పట్టణాలలో ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని,ప్రజల మౌలిక వసతుల కల్పన పనులకు ముందుగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



.మంథని టౌన్ మార్చి 25 (నినాదం న్యూస్): హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ ను దారుణంగా హత్య చేసిన సంఘటనపై నిరసన తెలుపుతూ మంథనిలో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు మంథనిలో న్యాయవాదులు అందరూ కలిసి ఇజ్రాయిల్ మృతికి సంతాపం తెలుపుతూ విధులను బహిష్కరిం చామని తెలిపారు. న్యాయవాదులపై దాడులు జరగడంతో పాటు హత్యలకు పాల్పడుతున్నారని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తూ మంథని న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, కోశాధికారి ఆంజనేయులు, న్యాయవాదులు శశికాంత్ కాచే, రమేష్ బాబు, భాస్కర్ రెడ్డి, చంద్ర శేఖర్, శశిభూషణ్ కాచే, జంజర్ల శేఖర్, ఆర్ల నాగరాజు, సుభాష్, శ్రీనివాస్, వెంకటరామ్ రెడ్డి ,రాచర్ల రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ స్కూల్‌లో బీజేపీ నేతల ధర్నా



.పెద్దపల్లి,మార్చి25(నినాదం న్యూస్) పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో చీకురాయి గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి అయిన అమర్ నాథ్ అనే విద్యార్థి హనుమాన్ దీక్ష మాల వేసుకుని పాఠశాలకు వస్తే సదరు పాఠశాల యాజమాన్యం విద్యార్థిని బయట ఎండలోనే నిలుచోబెట్టి,పాఠశాలకు రావద్దని శారీరకంగా,మానసికంగా వేధించిన సెయింట్ అన్స్ స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టాలని బీజేపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో హనుమాన్ మాల ధరించిన 9వ తరగతి విద్యార్థిని వేధించిన సంఘటనపై బీజేపీ కార్యకర్తలు హనుమాన్ దీక్షాపరులతో కలిసి పాఠశాలలో ఆందోళన చేపట్టారు.స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టేంవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని కూర్చున్నారు.పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపచేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ అందరిని సమానంగా చూడాల్సిన పాఠశాల నిర్వాహకులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ ఎందుకు కాషాయ బట్టలు వేసుకున్నావు,ఇలా మాల ధరిస్తే పాఠశాలకు రావాల్సిన అవసరం లేదంటూ పరుష పదజాలంతో దూషించడం,మానసికంగా వేధించడం లాంటి మూర?పు చర్యలకు సదరు పాఠశాల యాజమాన్యం పాల్పడడాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కుల మతాలకు,వర్గాలకు అతీతంగా పాఠశాలను నిర్వహించాల్సిన యాజమాన్యం విద్యావ్యవస్థలో మత విద్వేషాలు నింపుతూ, పసి మనసుల్లో రాగద్వేషాలను నింపేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే పోలీసులు పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన కేసులు పెట్టి, ప్రిన్సిపాల్ ని అరెస్ట్ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె సదానందం, కడారి అశోక్ రావు, అమరగాని ప్రదీప్ కుమార్, మేకల శ్రీనివాస్,శివంగారి సతీష్,పర్శ సమ్మయ్య,జంగాచక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్,వెన్నంపల్లి శ్రీనివాస్ రావు, భారీ సంఖ్యలో హనుమాన్ దీక్ష పరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును పొడగించాలి

### రియల్ఎస్టేట్ సంఘం జిల్లాధ్యక్షుడు రమేష్



.పెద్దపల్లి,మార్చి25(నినాదం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఫీజు చెల్లింపు గడువును మరో నెల రోజులు పొడిగించాలని రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పాత్రికేయులతో రమేష్ మాట్లాడుతూ,ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు.ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరించబడిన ప్లాట్లలో గృహ నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం అవుతుందని, అలాగే నిర్మాణ అనుమతి ఫీజులో కొంత రాయితీ కూడా లభిస్తుందని ఆయన తెలిపారు. అయితే,మార్చి 31తో గడువు ముగుస్తుండటంతో,ఆన్‌లైన్ సర్వర్ సమస్యలు,నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మునిసిపాలిటీల నుండి అనుమతుల జాప్యం కారణంగా చాలా మంది దరఖాస్తుదారులు ఫీజు చెల్లిం చడంలో ఇబ్బందులు పడుతున్నారని రమేష్ తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం గడువును పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ అధికా రులు కూడా ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ పథకం అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాలని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు అవాస్తవం



.మంచిర్యాల ప్రతినిధి, మార్చి 25(నినాదం న్యూస్ ): మంచిర్యాల గోదావరి రోడ్ లో నిర్మించిన మహాప్రస్థానం నిర్వహణ కోసం స్వచ్ఛందంగా ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చామని మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బెదిరించడంతో చందాలు ఇస్తున్నామని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సకల సౌకర్యాలతో ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాలుగు ఎకరాల్లో .మహాప్రస్థానంను నిర్మిస్తే అక్కసు ఎందుకని ప్రశ్నించారు.నాడు నువ్వు స్మశాన వాటిక నిర్మాణం కోసం చందాలు ఎందుకు వసూలు చేశావని నిలతీశారు. మహాప్రస్థానం నిర్వహణ కోసం ప్రజల భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో మంచిర్యాల సంక్షేమ సంఘం పేరిట కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే మంచి నిర్ణయాలను దురుద్దేశకంగా తప్పుడు ప్రచారం చేయడం శోచనీయమని అన్నారు. ఎమ్మెల్యే బెదిరించాడనే ఆరోపణలు అసత్యమని ఆర్య వైశ్య సంఘం నాయకుడు అప్పాల రాము అన్నారు. స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేయడానికి సంఘం సభ్యులు ముందుకు వచ్చారని అన్నారు. ప్రజా సేవ చేయడంలో మార్వాడీ సమాజం ఎప్పుడు ముందు వరుసలో నిలుస్తోందని అందులో భాగంగానే మహాప్రస్థానం నిర్వహణకు చందాలు ఇవ్వడానికి ముందుకు వచ్చామని మార్వాడీ సమాజ్ నాయకుడు పవన్ తెలిపారు.

## మహిళా రైతుల కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకం




.చెన్నూర్ మార్చ్ 25 (నినాదం న్యూస్):వ్యవసాయ యాంత్రీకరణ ఎస్ఎంఏఎం పథకం (ఆర్ కే వి వై పథకం) ద్వారా రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించేందుకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు జైపూర్ మండల వ్యవసాయ శాఖ మండల అధికారులు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో సబ్సిడీపై ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చాయని ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మండలానికి బ్యాటరీ స్ప్రేయర్స్-05, పవర్ స్ప్రేయర్స్ 05, రోటావేటర్స్ 03 ఎంబి ప్లవ్,కల్టివేటర్స్ ,కేజ్ వీల్స్ 03 తదితర పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల రైతులు వెంటనే దరఖాస్తుతో పాటు ఫొటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ తో పని చేసే యంత్రాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జతచేసి మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అర్హత గల మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను సబ్సిడీలో అందజేయబడునని స్థానిక మండల వ్యవసాయ అధికారి మార్క్ గ్లాడ్ స్టన్ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళ రైతులను కోరారు.

## కక్ష పూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేశారు

.మంథని మార్చి 25( నినాదం న్యూస్): కక్ష్య పూర్వకంగా నాపైన ముత్తారం పోలీస్ స్టేషన్ లో అధికార పార్టీ నాయకుడు మద్దెల రాజయ్య దరఖాస్తు ఇవ్వగా కొంతమంది తప్పుడు సాక్ష్యం చెప్పి నన్ను కేసులో ఇరికించేలా చూస్తున్నారని రైతు నాయకులు తీర్థాల కొమురయ్య మంగళవారం ఒక ప్రకటనలో తన ఆవేదన వ్యక్తం చేశారు. కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం గతంలో అనేక రకాలుగా నన్ను ఇబ్బందులు పెట్టిన మద్దెల రాజయ్య, ఆర్ ఐ శ్రీధర్ పైన ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, మరుసటి రోజున కుట్ర పూర్వకంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తప్పుడు దరఖాస్తు ముత్తారం పోలీస్ స్టేషన్ లో మద్దెల రాజయ్య సమర్పిస్తే, దానికి తప్పుడు సాక్ష్యంగా ముగ్గురు కలిసి గొడవ దగ్గర లేకున్నా తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, నీతిగా నిజాయితీగా అక్రమాలు ప్రశ్నించే నా మీద అక్రమ కేసు పెట్టిన ముగ్గురిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలి




.ధర్మారం డిసెంబర్ 25 ( నినాదం న్యూస్): ఈ రోజున ఢిల్లీలోని డా: బి ఆర్ అంబేద్కర్ స్మారక గృహాన్ని సందర్శించి మరియు రేపు జంతర్ మంతర్ వద్దా జరగబోవు కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యంలో ధూమ్ ధాం నిర్వహించే కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఎన్ కృష్ణయ్య , మరియు బీదా మస్తాన్ రావు లను కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరుశు రాం , జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి , సహాయక కార్యదర్శి పలిగిరి కనకరాజు , మహనీయుల ఆశాయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకురి కైలాసం , వరంగల్ జిల్లా నాయకులు తాడెం అనిల్ , నల్గొండ జిల్లా నాయకులు పాలడుగు అంజి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



.ధర్మారం డిసెంబర్ 25 (నినాదం న్యూస్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో ఈరోజు జరిగిన సన్ రైస్ హాస్పిటల్ వారి చే నిర్వహించబడిన క్యాంపులో భారీగా తరలివచ్చిన ప్రజలు నుండి స్పందన రావడం విశేషం ఈనాటి క్యాంపులో లయన్ ప్రెసిడెంట్ రవీందర్ శెట్టి క్యాంప్ కమిటీ చైర్మన్ లయన్ పుచ్చకాయల మునీందర్ రెడ్డి లయన్ లెజెండ్ చైర్మన్ తన్నీరు రాజేందర్ జిల్లా కోఆర్డినేటర్ లయన్ సామ ఎలారెడ్డి లయన్ మెంబర్స్ అక్కనపల్లి చంద్రయ్య కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గాగిరెడ్డి తిరుపతిరెడ్డి గ్రామ ప్రజలు మరియు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వీవోఏల ముందస్తు అరెస్ట్





.చెన్నూర్ మార్చ్ 25 (నినాదం న్యూస్): ఐకెపి వివోఏలను హైదరాబాద్ మహా ధర్నాకు వెళ్లకుండా జైపూర్ పోలీసులు మంగళవారం ఉదయం ముందస్తు అరెస్టులు చేపట్టారు.ఐకెపి వివోఏలు రమేష్, లింగన్న, పద్మ,వినోద, కొమురయ్య,గట్టయ్యలను మంగళవారం ఈ క్రమంలో జైపూర్ పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా అరెస్ట్ అయిన వివోఏలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులోని సెర్ఫ్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం పోలీసులకు తగదన్నారు.అక్రమ అరెస్టులను ఐటీయూ కమిటీ సభ్యులుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అక్రమ అరె స్టులను సిగ్గుచేటుగా భావిస్తూ,ఆరస్టుల వల్ల పోరాటాలు ఆగమని మరిన్ని పోరాటాలు ఉవ్వెత్తున ఎగిసి పడతాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించి,ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# సర్వర్ డౌన్..

## పెండింగ్లో సర్టిఫికెట్లు

- ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం నిరుద్యోగుల ఇబ్బందులు
- కార్యాలయంలో కుప్పలు కుప్పలుగా ఆదాయ కుల ధ్రువీకరణ దరఖాస్తు పత్రాలు
- పథకానికి 15 రోజులే గడువు.
- ఆందోళనలో నిరుద్యోగులు




**సుల్తానాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చే పట్టిన నిరుద్యోగ యువత కోసం నూతనంగా రాజీవ్ యువ వికాస పథకం ద్వారాఆర్థిక సహాయం అందించాలని తలపెట్టింది. ఈ పథకానికి దరఖాస్తు కోసం ఆ దాయకుల దృవీకరణ పత్రాలు తప్పని సరికావ డంతో నిరుద్యోగ యువత ఆదాయ,కుల ధ్రువీక రణ పత్రాల కోసం మీసేవకు పరుగులు పెడుతుం డగా మీ సేవలో సర్వర్ డౌన్ తో సర్టిఫికెట్లు జారీ కావడం లేదు దీంతో నిరుద్యోగులు గడువులోగా సర్టిఫికెట్లుఅందేనాఅని ఆందోళన చెందుతున్నా రు. ప్రభుత్వం సంక్షేమ పథకానికి దరఖాస్తు చేసేం దుకు ఏప్రిల్ 5 గడువు విధించడంతో అవసరమై న ఆదాయ కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు దారులు తహసిల్దార్ కార్యాల యం చుట్టూ తిరుగుతున్నారు. కానీ ఆదాయ కు ల ధ్రువీకరణ ఆన్ లైన్ చేయడానికి సర్వర్ డౌన్.. సర్వర్ డౌన్ కారణంగా తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నాటికి 2వేలకు పైగా ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు కుప్పలు కుప్పలుగా కా ర్యాలయంలో పేరుకుపోయాయి.సర్వర్ డౌన్ తో కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ తో కుస్తీ పడు తున్నారు.వారి శ్రమ ఫలించడం లేదు ప్రతిరోజు 30 నుండి 40 దరఖాస్తులు మాత్రమే ఆన్లైన్ అవు తున్నాయి.దీంతో నిరుద్యోగ యువత రాజీవ్ యు వ వికాస పథకానికి గడువు దగ్గర పడడంతో దర ఖాస్తు చేసుకోవడం ఎలా అని కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు.



తహసీల్దార్ రామచంద్ర రావును వివరణ కోరగా సర్వర్ డౌన్తో ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ఆన్ లైన్ ఆలస్యం అవుతుందని అన్నారు. సి బ్బంది ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంట ల వర కు ఆన్ లైన్ చేస్తున్నారని, గడువు వరకు ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల అలవాటుగా మారాలి

- మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులకు సూచించిన కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి25(నినాదం న్యూస్):** కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు. మంగళ వారం కూకట్ పల్లి మండలంలోని బృందావన్ కాలనీలో కుత్బుల్లాపూర్ కు నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో కలెక్టరు ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రంజాన్ మాసం ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించాలని కలెక్టరు సూచించారు. స్టోర్ రూం లోని వంట సామాగ్రిని పరిశీలించి తడి తగలకుండా నిలువ చేయాలన్నారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ మార్కులను సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకునే కోర్సులపై మార్గదర్శకం అందిస్తూ వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ను అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాల భవనానికి చెల్లించే అద్దెలో 5 శాతం మినహాయించి అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులను చేయించుకోవాలని ప్రిన్సిపల్కు సూచించారు. అనంతరం ప్రక్కనే నిర్వహిస్తున్న బాలానగర్ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని కూడా కలెక్టరు సందర్శించారు. అక్కడ కూడా విద్యార్థులతో మాట్లాడి వారికి మిగిలిన పరీక్షలు కూడా బాగా వ్రాయాలని మంచి మార్కులు సాధించాలని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, కూకట్ పల్లి తహసీల్దారు స్వామి, కాలేజీ ప్రిన్సిపల్ మాధవిలత, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోళ్లకు..

# ప్రణాళిక సిద్ధం చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు సమకూర్చాలి
- రైతులకు అవగాహన కల్పించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్):** యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కొనుగోళ్ల కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ధాన్యం పూర్తిగా పరిపక్వతకు వచ్చిన తర్వాతనే హార్వెస్ట్ చేసేలా రైతులకు, హార్వెస్టింగ్ మిషన్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కోతలకు సంబంధించి రెవెన్యూ గ్రామాల వారీగా నిర్దిష్ట ప్రణాళిక ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమను కొలిచే యంత్రాలు, గన్ని సంచులు, తార్పాలీన్ కవర్లు వంటివి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఉన్న ప్యాడి క్లీనర్ లతో పాటు మరో 15 ప్యాడి క్లీనర్ లను కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెన్ వెంటనే వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. రైతుకు సకాలంలో సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకాల ధాన్యాలు వేరువేరు ప్రదేశాల్లో ఉండేలా చూడాలని సూచించారు. ఎండాకాలం దృశ్య రైతులకు నీడ, తాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. సిబ్బంది కొనుగోలు రిజిస్టర్ను అందుబాటులో ఉంచుకోవాలని, పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తేమ యంత్రాన్ని నీడలోనే ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి..

# స్థలం కేటాయించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చ్ 25 (నినాదం న్యూస్):** తెలంగాణ బడ్జెట్ 2025 -26 సమావేశాల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలకు స్థల కేటాయింపు, నిర్మాణ విషయంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ స్థలం కేటాయించకపోవడంతో బహదూర్ పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. దీంతో ఇటు డిగ్రీ విద్యార్థులకు, అటు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే హెచ్ఎండిఏ పరిధిలోని 110 ఎకరాలలోని హెచ్ఎంటి స్థలంలో ఐదు ఎకరాలను కేటాయించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్ లలో వేటినైన వినియోగించుకొని కళాశాల నిర్మాణాన్ని చేపట్టవచ్చు. ఈ కళాశాల ఏర్పాటుతోనైనా విద్యార్థులకు న్యాయం చేసిన వారమవుతాము అని అసెంబ్లీలో వివరించారు.

NINADAM CINEMA

శ్రియరెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీగా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె. శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్", "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1- సీజ్ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొదటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత G.K రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.

## లైకుల వర్షం కురిపిస్తున్న కుర్రాళ్ళు

## మత్తుకళ్లతో మతిపోగొడుతున్న శ్రియ రెడ్డి..



# రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై పలువురి ఆగ్రహం



యంగ్ హీరో నితిన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాబిన్ హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ వార్నర్ పై చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్ను ఉద్దేశించి, "రేయ్ డేవిడ్, వచ్చి క్రికెట్ ఆడవయ్యా అంటే పుష్ప డైలాగులు వేస్తావా, దొంగ ములిలి కొడకా, నువ్వు మామూలోడివి కాదు రోయ్ వార్నరూ" అంటూ సరదాగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో వార్నర్ అభిమానులు తీవ్రంగా స్పందించారు. కొందరు ఈ వ్యాఖ్యలను హాస్యంగా తీసుకోగా, మరికొందరు రాజేంద్ర ప్రసాద్ మాటలను అనుచితంగా భావించి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టార్ క్రికెటర్ ను ఇలా అవమానించడం కరెక్ట్ కాదు అంటూ ఫైర్ అవుతున్నారు. వార్నర్ చాలా మంచి వ్యక్తి అని అతన్ని ఇలా సినిమా పేరుతో అవమానించడం సరికాదు అంటూ ఆయన అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కాగా రాజేంద్ర ప్రసాద్ వ్యాఖ్యలను వార్నర్ సీరియస్గా తీసుకోలేదని దర్శకుడు వెంకీ కుడుముల తెలిపారు.

# నితిన్ సినిమాలో డేవిడ్వార్నర్

## వార్నర్కు తెలుగు క్లాసులు చెప్పిన శ్రీలీల




ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.



# క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్లోని జబల్పూర్లో జన్మించింది. జబల్పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741